శనివారం 7, డిసెంబర్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

ఎన్టీఆర్ సినీ జీవితానికి 75 ఏళ్లు

## 14న విజయవాడలో వజ్రోత్సవాలు

- ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్ధన్ వెల్లడి



7

### బాబా సాహెబ్‌కు సీఎం ఘన నివాళి



బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విశాఖ పార్టీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు, పార్టీ నేతలు



# నాలెడ్జ్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రకటించిన సీఎం చంద్రబాబు
- టెక్నాలజీ -ఇన్నోవేషన్‌పైనే ఫోకస్ అని వెల్లడి
- డీప్ టెక్ ఇన్నోవేషన్ సదస్సులో సీఎం ప్రసంగం

2



మంత్రి లోకేష్ ప్రజాదర్బార్..

## సామాన్యులకు కొండంత అండ

- ప్రజా వినతుల స్వీకరణలో 50 రోజులు పూర్తి
- కష్టమేదైనా మంత్రి లోకేష్ తీరుస్తారనే భరోసా
- ఇప్పటివరకు ప్రజల నుంచి అందిన విజ్ఞప్తులు 5,810
- 4,400 సమస్యలకు పరిష్కారం
- ప్రజాదర్బార్ తలుపుతట్టిన వారికి తోడుగా నిలుస్తున్న లోకేష్

4




రూ.200 కోట్ల విలువైన భూములు..

## మాజీమంత్రి పెద్దిరెడ్డి కబ్జా

- భూములు కాపాడి, ప్రాణరక్షణ కల్పించాలి
- శిథిలావస్థలో పాఠశాల భవనం, కొత్తది నిర్మించాలి
- 50వ రోజు మంత్రి లోకేష్ ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు
- సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

3

## ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎజాజ్ కుటుంబానికి మంత్రి లోకేష్ భరోసా
- ఉపాధ్యాయుడి భార్యకు ఫోన్‌లో పరామర్శ

7

మంత్రి లోకేష్ ఆదేశాలతో

## దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

- ప్రజాదర్బార్‌లో విజ్ఞప్తికి స్పందించి అండగా నిలిచిన మంత్రి

5

## పులిచింతల ముంపు పరిహారం నొక్కేశారు..

- 45 మంది అక్రమార్కులకు అధికారుల అండ
- ప్రజావినతుల కార్యక్రమంలో నిర్వాసితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన పీతల సుజాత, కొమ్మాలపాటి

10



## ప్రజల గుండెల్లో దేవాలయం టీడీపీ కేంద్ర కార్యాలయం

- సమస్యల పరిష్కార వేదికగా సేవలు
- స్వచ్ఛంద సంస్థలా ఆపన్నులకు సాయం
- నాయకులను తయారుచేసే కర్మాగారం
- నిరుద్యోగ యువతకు దారి చూపే మార్గదర్శి
- కార్యాలయ ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో నాయకులు

8

పరిశ్రమల నుంచి పోర్టుల వరకూ..

## అన్నింటినీ వైసీపీ నేతలు కబ్జా చేశారు

- వేల ఎకరాల భూములు హస్తగతం చేసుకున్నారు
- ప్రజలకు న్యాయం చేసేందుకే రెవెన్యూ సదస్సులు
- మంత్రి నారాయణ స్పష్టీకరణ



7

## నేడు చదువుల పండుగ

- రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు
- బాపట్ల మున్సిపల్ హై స్కూల్ సమావేశానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్
- ఆయా పాఠశాలల్లో హాజరుకానున్న ప్రజాప్రతినిధులు
- విద్యా ప్రమాణాల మెరుగుదలే లక్ష్యం

5

## ప్రపంచాన్ని ఏకం చేసే శక్తి సంగీతానికే ఉంది

- కృష్ణవేణి సంగీత నీరాజనంతో తెలుగు సంస్కృతికి పూర్వవైభవం
- కేంద్ర పెట్రోలియం, పర్యాటక శాఖల సహాయమంత్రి సురేష్‌గోపి
- అట్టహాసంగా కృష్ణవేణి సంగీత నీరాజనం ప్రారంభోత్సవం

9

### లోపలి పేజీల్లో..

**రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ**
- మంత్రి నాదెండ్ల
6

**అవినీతి కేసుల్లో పీకల్లోతు ఇరుక్కుని నీతిపాఠాలా?**
- విజయసాయి రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి
- మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం
6

**నా ఎస్సీలంటూనే.. జగన్ వెన్నుపోటు**
- మంత్రి నిమ్మల ధ్వజం
- అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా 24వ సారి మంత్రి రక్తదానం
6

**బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్** 10
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వర్ధంతి
- బాబాసాహెబ్‌కు నివాళులర్పించిన నేతలు



# నాలెడ్జ్ హబ్‌గా ఏపీ

## ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రకటించిన సీఎం చంద్రబాబు

### టెక్నాలజీ -ఇన్నోవేషన్‌పైనే ఫోకస్ అని వెల్లడి ◆ డీప్ టెక్ ఇన్నోవేషన్ సదస్సులో సీఎం ప్రసంగం

విశాఖపట్నం (చైతన్య రథం): అత్యాధునిక సాంకేతికత - ఇన్నోవేషన్ అభివృద్ధికి దోహదం చేస్తాయని, ఈ విషయంలో ముందుండాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్‌హబ్‌గా నిలిపాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. విశాఖపట్నంలో శుక్రవారం గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ నేతృత్వంలో నిర్వహించిన 'నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్' సదస్సులో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. 'షేపింగ్ ది నెక్స్ట్ ఎరా ఆఫ్ గవర్నెన్స్' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని ఎలా అభి వృద్ధి చేశామనేది వివరించారు.



'1996లో ఐటీగురించి మాట్లాడిన నేను, ఇప్పుడు డీప్‌టెక్ గురించి మాట్లాడటం సంతోషంగా ఉంది. ఐటీ రంగంపై ఎలాంటి అంచనాలు లేకపోయి నప్పటికీ ముందుచూపువల్లే ఆరంగంలో మేటిగా నిలిచాం. నాడు పైసా ఖర్చు లేకుండా కేవలం భూమి మాత్రమే ఇచ్చి పీపీపీ విధానంలో హైటెక్ సిటీ నిర్మించాం.నాడు ఉమ్మడి రాష్ట్రానికి కంపెనీలు తీసుకురావడానికి అమెరికా వెళ్లి ఐటీ పెద్దలను కలిసి భారతీయుల్లో ఉన్న సాంకేతిక నైపుణ్యం గురించి వివరించాను. అప్పటి వరకు 20విద్యా సంస్థలు కూడా లేని రంగారెడ్డి జిల్లాలో 200 నుండి 250 ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటయ్యేలా ప్రోత్సహించాం. నాడు మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్ ఎలాతీసుకొచ్చానో మీఅందరికీ తెలుసు. ప్రస్తుతం అందరం డీప్ టెక్ గురించి మాట్లాడుతున్నాం. టెక్నాలజీ అనేది ఒక విప్లవం.నేను స్మార్ట్ ఫోన్ల ప్రాధాన్యత గురించి మాట్లాడితే నన్ను ప్రశ్నించారు. కానీ నేడు మన జీవితంలో టెక్నాలజీ భాగమైంది. ఐటీని ఉపయోగించుకోకపోయి ఉంటే ఆర్థికవ్యవస్థలో మిగతా దేశాలతో పోటీ పడేవాళ్లం కాదు. ఇక డీప్ టెక్‌లో ఏఐ, బ్లాక్‌చెయిన్, మెషిన్ లెర్నింగ్, క్వాంటం కంప్యూటింగ్ వంటి విధానాలు వచ్చాయి. వీటన్నింటినీ ఇప్పుడు ఎలా ఉపయోగించాలనేది ముఖ్యం. రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటు చేస్తాం. ఇకపై ప్రతి 3 నెలలకు ఒకసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తాం. భారతదేశంలో తప్ప ఏ దేశంలోనూ ఆధా ర్ విధానం లేదు. ఆధార్ అనుసంధానం చేయడం వల్ల అద్భుతాలు చూస్తున్నాం'అని చంద్రబాబు పేర్కొన్నారు.

### నాలెడ్జ్ హబ్‌గా ఏపీ

'ప్రధాని మోదీ భారతదేశాన్ని గర్వించేలా చేశారని, మన దేశానికి ప్రపంచవ్యాప్తంగా మోదీ బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'మారు తున్న పరిస్థితుల్లో ఇప్పుడు మీరు గంట ప్రాతిపదికన లేదా మీకు నచ్చిన సమయంలో హైబ్రిడ్ మోడల్‌లో పని చేయవచ్చు. ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చాలని బలమైన సంకల్పంతో ఉన్నాను. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెద్దమొత్తంలో డేటా ఉంది. ఏఐ ద్వారా తక్కువ సమ యంలోనే సరైన నిర్ణయాన్ని తీసుకోవడానికి ఉపయోగ పడుతుంది. వాతావరణ పరిస్థితులపై రైతులను అప్ర మత్తం చేసేందుకు సందేశం పంపడంతో పాటు, పంట తెగుళ్లను గుర్తించవచ్చు. తెగుళ్ల నివారణకు డ్రోన్ ద్వారా పురుగు మందులను తక్కువ సమయంలో పిచికారీ చేయడంతో పాటు అనర్థాన్ని తగ్గించవచ్చు. డ్రోన్ ద్వారా నిఘా పెట్టి శాంతి భద్రతలు కాపాడటానికి, ఇంకా వైద్య సేవల కోసం కూడా ఉపయోగించి వైద్య ఖర్చులను భారీగా తగ్గించుకోవచ్చు' అన్నారు. ప్రస్తుతం స్వర్ణాంధ్ర 2047 విజన్ సిద్ధం చేస్తున్నామని, అందులో 10 ప్రణాళికా సూత్రాలను ప్రధానంగా తీసుకున్నామని అంటూ.. విజన్ ప్రకారం 15శాతం వృద్ధి రేటు లక్ష్యం గా పని చేసి సాధిస్తామన్నారు. 'గత ఐదేళ్ల అసమర్థ పాలనవల్ల కొన్ని వారసత్వ సమస్యలు తలెత్తాయి. వాటి ని సరిదిద్దుతున్నాం.

### పేదరిక నిర్మూలకు పీ4

పీ4 విధానంతో పేదరికాన్ని రూపుమాపవచ్చు. దేశానికి జనాభానే ఆస్తి. జనాభా సమతుల్యత గురించి అందరూ ఆలోచనచేయాలి. కొరియా,జపాన్, యూరప్ దేశాల్లో జనాభా లేమి సమస్య తలెత్తింది. యువతలేక పెరుగుతున్న వృద్ధుల సంఖ్యతో ఆ దేశాలు కలవరపడు తున్నాయి.భారతీయ ఐటీ నిపుణుల్లో అత్యధికులు ఏపీ, తెలంగాణకు చెందినవారే ఉన్నారు. రానున్న రోజుల్లో నూ సాంకేతికరంగంలో తెలుగువారిదే పైచేయిగా నిలవాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. జనాభా, సాంకేతికతను సక్రమంగా నిర్వహించినట్లయితే భారత దేశం ప్రపంచానికే సేవా కేంద్రంగా మారుతుంది. అధికసంపద కలిగినవారు పేదలను దత్తత తీసుకుంటే వారు కూడా ఉన్నత స్థాయిలోకి వస్తారు. తద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చు. దీనికోసం అందరూ చేతులు కలపాలి. పేదరికాన్ని రూపుమాపి అసమానత లను తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. డీప్ టెక్‌తో మనం ఉపాధి మార్గాలను సృష్టించగలం. సాంకేతికతను నమ్ముకుంటే ఉపాధికి కొదవ ఉండదు. డీప్ టెక్ ద్వారా సంపదను సృష్టించగలం. దీని కోసం మరిన్ని ప్రోత్సాహకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. వర్చువల్,ఫిజికల్ వర్కింగ్‌లో ఉపాధిని సృష్టించడానికి కో-వర్కింగ్ స్టేషన్‌ల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇస్తాం. స్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్ కోసం ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ విద్యా సంస్థలను తీసుకురాబోతున్నాం. నాలెడ్జ్ ఎకానమీకి భవిష్యత్ నగరంగా వైజాగ్ సిటీ నిలుస్తుం ది. రాష్ట్రంలో నైపుణ్య గణన చేపట్టి స్కిల్స్‌లేని వారికి శిక్షణ ద్వారా ఉపాధి మార్గాలు చూపిస్తాం. విద్యుత్ రంగంలో 1998లోనే సంస్కరణలు తీసుకొచ్చాను. ఇప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలు తెస్తున్నాము. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎవరైనా ఇంటి పైకప్పు మీద సోలార్ రూఫ్ టాప్ ద్వారా సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చు. గృహ అవసరాలకుపోను మిగిలిం ది గ్రిడ్‌కు విక్రయించవచ్చు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం. వైజాగ్‌లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్‌లో రూ.2లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ఎన్టీ పీసీ -ఏపీ జెన్‌కో మధ్య ఒప్పందం జరిగింది. ప్రస్తుతం ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని ప్రోత్స హిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ విధానాన్ని కాన్‌క్లేవ్‌లో వివరించారు.









చైతన్యరథం

## రూ.200 కోట్ల విలువైన భూములు..

# మాజీమంత్రి పెద్దిరెడ్డి కబ్జా

- భూములు కాపాడి, ప్రాణరక్షణ కల్పించాలి
- శిథిలావస్థలో పాఠశాల భవనం, నూతన భవనం నిర్మించాలి
- 50వ రోజు మంత్రి లోకేష్ ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు
- సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ



అమరావతి (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు విన్నపాలు వెల్లువెత్తాయి. ఉండవల్లిలోని నివాసంలో 50వ రోజు ప్రజాదర్బార్‌కు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలి వచ్చి, మంత్రి లోకేష్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

వైసీపీ పాలనలో మంత్రిగా పనిచేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారం అండతో అన్నమయ్య జిల్లా మదనపల్లెలో 15 కుటుంబాలకు చెందిన రూ.200 కోట్ల విలువైన భూములను నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేశారని పట్టణానికి చెందిన బాసాని సునీత, రెడ్డి గోపాలనాయుడు దంపతులు.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. మదనపల్లె టీడీ దాన్ కట్టా సులోచనను బినామీగా పెట్టి ఫోర్జరీ డాక్యుమెంట్లతో పట్టణంలో రూ.10 కోట్ల విలువైన తమ 50 సెంట్ల భూమిని ఆక్రమించి వేధిస్తున్నారని మంత్రి ఎదుట కన్నీటిపర్యంతమయ్యారు. రెండు రోజుల క్రితం మాజీ మంత్రి పెద్దిరెడ్డి, సులోచన అనుచరులు తమ స్థలంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి తాము నిర్మించుకున్న ప్రహరీ గోడ, సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించిన తమపై అక్రమ కేసులు పెట్టి వేధించడంతో పాటు అనుచరులతో భౌతికదాడులకు దిగుతున్నారని వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదన్నారు. విచారించి తమ భూములను కాపాడటంతో పాటు ప్రాణరక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలంలోని గంగవల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయితీగా ఏర్పాటుచేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పోచవరం పంచాయతీలో కలిసి ఉన్న గంగవల్లి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. పక్కనే మున్నేరు నది ప్రవహిస్తున్నా తమ గ్రామానికి తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. గత టీడీపీ పాలనలో గంగవల్లిలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేసినా వైసీపీ ప్రోద్బలంతో ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గంగవల్లిని ప్రత్యేక పంచాయతీగా చేయాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా టిప్పర్ లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆంధ్ర రాష్ట్ర టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఓవర్ లోడ్, మైనింగ్ బిల్లులు, రవాణా, తదితర విషయాల్లో కొంతమంది దళారులు, మైనింగ్ క్వారీ యజమానులు బిల్లులు లేకుండా వాహనాలను నడుపుతూ టిప్పర్ వ్యవస్థ మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిప్పర్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థపై లక్షల కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని.. ఓవర్ లోడ్, అనధికార మైనింగ్ వల్ల చిన్న, సన్నకారు టిప్పర్ యజమానులు జరిమానాలు, అధికారుల వేధింపులు తట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. తమ సమస్యలు పరిష్కరించి అండగా నిలవాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

ఎన్నికల కోడ్ వల్ల నిలిచిపోయిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న 117 మంది వర్క్ షాప్ అటెండర్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను పునరుద్ధరించాలని ఏపీ పాలిటెక్నిక్ కాంట్రాక్ట్ వర్క్‌షాప్ అటెండెంట్స్ స్టాఫ్ అసోసియేషన్(ఏపీ పీసీడబ్ల్యూఏఎస్ఏ) ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. గత 18 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జీవో 6ని అనుసరించి 22 మందిని మాత్రమే రెగ్యులర్ చేశారని, మిగిలిన వారికి కూడా న్యాయం చేయాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

శిథిలావస్థకు చేరుకున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం స్థానంలో నూతన భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలం గట్టుగూడెంకు చెందిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. 1976లో నిర్మించిన పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, పెచ్చులూడి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

కోవిడ్ వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురై చూపు కోల్పోయిన తమ కుమార్తెకు ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన కే.దాసు విజ్ఞప్తి చేశారు. డిగ్రీ చదివే సమయంలో కోవిడ్‌తో పాటు డెంగ్యూ వ్యాధి కూడా సోకి తమ కుమార్తె చూపు కోల్పోయిందని,ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని కన్నీటిపర్యంతమయ్యారు. పరిశీలించి తగిన ఉపాధి కల్పిస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

### సకాలంలో వైద్యం అందినందుకు కృతజ్ఞతలు

ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులో పేరు అనుసంధానించడంతో తమ కుమార్తెకు సకాలంలో వైద్యం అందిందని ఎన్టీఆర్ జిల్లా కొండపల్లికి చెందిన సీహెచ్ శ్రీనివాసరావు.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ముక్కు ఇన్‌ఫెక్షన్‌తో తీవ్ర అనారోగ్యానికి గురైన శ్రీనివాసరావు కుమార్తె పలగాని అనూషకు తక్షణమే ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు. అయితే వివాహం అయిన తర్వాత ఆమె పేరును ఎన్టీ ఆర్ వైద్యసేవ కార్డులో తొలగించటంతో ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్‌ను కలిసి విన్నవించారు. తక్షణమే స్పందించిన సిబ్బంది..భర్త కుటుంబానికి చెందిన ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులో ఆమె పేరు అను సంధానించారు. దీంతో వైద్యులు ఆరోగ్యశ్రీ కింద ఆమెకు ఆపరేషన్ నిర్వహించడంతో కోలుకున్నారు. సకాలంలో స్పందించి ఆదుకున్న మంత్రి నారా లోకేష్‌ను ప్రజాదర్బార్‌లో కలిసి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

















## మంత్రి లోకేష్ ప్రజాదర్బార్..

# సామాన్యులకు కొండంత అండ

- ప్రజా వినతుల స్వీకరణలో 50 రోజులు పూర్తి
- కష్టమేదైనా మంత్రి లోకేష్ తీరుస్తారనే భరోసా
- ఇప్పటివరకు ప్రజల నుంచి అందిన విజ్ఞప్తులు 5,810
- 4,400 సమస్యలకు పరిష్కారం
- ప్రజాదర్బార్ తలుపుతట్టిన వారికి తోడుగా నిలుస్తున్న మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): కష్టాలు వింటూ.. కన్నీళ్లు తుడుస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా సాగుతున్న మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ శుక్రవారంతో 50 రోజులు పూర్తిచేసుకుంది. కష్టం ఏదైనా మీ వెంట నేనున్నానంటూ.. తలుపు తట్టిన వారికి ప్రజాదర్బార్ అండగా నిలుస్తోంది. వైసీపీ రాక్షస పాలనలో సామాన్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారి గోడు ఆలకించిన వారు లేరు. తమ కష్టాలు చెప్పుకుందామని తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుకున్న బాధితులను నిర్దాక్షిణ్యంగా బయటకు నెట్టి గేట్లు వేసిన పరిస్థితి. అప్రజాస్వామిక పాలనను అంతమొందించాలని ప్రజలు సంకల్పించుకోవటంతో భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సామాన్యులకు అండగా నిలుస్తోంది. వారి కష్టాలను విని పరిష్కరించేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. పదవీ బాధ్యతలు చేపట్టిన మూడో రోజు నుంచే ఉండవల్లిలోని తన నివాసంలో ప్రజాదర్బార్ చేపట్టి భరోసా ఇచ్చారు. ప్రజలతో మమేకమవుతూ తొలి అడుగులోనే సంచలనం సృష్టించారు. ఇప్పటివరకు 50 ప్రజాదర్బార్‌లు నిర్వహించి బాధితుల కన్నీరు తుడిచారు.

### 75 శాతం పరిష్కారం

గతంలో పలువురు ప్రజాప్రతినిధులు నిర్వహించిన ప్రజాదర్బార్‌లకు భిన్నంగా మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ కొనసాగుతోంది. లోకేష్ ప్రజాదర్బార్‌లో వచ్చిన విజ్ఞప్తుల్లో ఇప్పటివరకు 75 శాతం సమస్యలకు పరిష్కారం చూపారు. ప్రజల నుంచి మొత్తం 5,810 విజ్ఞప్తులు అందగా.. 4,400 అర్జీలను పరిష్కరించారు. 1,410 విజ్ఞప్తులు పెండింగ్ లో ఉన్నాయి. సమస్యల్లో దాదాపు 50 శాతం వరకు



రెవెన్యూ, హోంశాఖకు సంబంధించినవే. ఆ తర్వాత స్థానాల్లో మానవ వనరులు, ఆరోగ్యం, పంచాయతీ రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలకు సంబంధించిన విజ్ఞప్తులు అందాయి. భూవివాదాలకు సంబంధించి 1,585 విజ్ఞప్తులు అందగా.. 1,170 సమస్యలను పరిష్కరించారు. 415 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయి. హోంశాఖకు సంబంధించి 1,276 విజ్ఞప్తులు రాగా.. 1,158 విజ్ఞప్తులను పరిష్కరించారు. 118 విజ్ఞప్తులు పెండింగ్ లో ఉన్నాయి. వీటితో పాటు ఉద్యోగాల కోసం 800 వరకు దరఖాస్తులు అందగా.. అర్హతలను బట్టి 347 మందికి త్వరలోనే వీరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. పెన్షన్ కోసం 350 దరఖాస్తులు అందాయి. ఆయా సమస్యలకు కూడా త్వరలోనే పరిష్కారం చూపనున్నారు.

### పరిష్కరించిన సమస్యల్లో కొన్ని



రాష్ట్ర ప్రభుత్వం 36 ఏళ్ల క్రితం తనకు అసైన్డ్ చేసిన 1.04 ఎకరాల భూమిని గంగవరం గ్రామానికి చెందిన జాలాది చంద్రరావు కుటుంబం ఆక్రమించిందని, విచారించి కబ్జాదారుల నుంచి తన భూమిని కాపాడాలంటూ ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం రాజవరానికి చెందిన మురుదుడ్ల రాజు.. మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రి ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు సదరు భూమివద్దకు వెళ్లి ఆక్రమణలు తొలగించారు. రాజుతో పాటు కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల రైతులు, గ్రామ పెద్దల సమక్షంలో సదరు భూమిని కొలిచి, సర్వే చేసి సరిహద్దులు చూపించడంతో సమస్య పరిష్కారమైంది.

తన కుమార్తె జనన ధృవీకరణ పత్రంలో ఊరి పేరు తప్పుగా నమోదైందని, సరిదిద్దేందుకు నాలుగు నెలలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం పొదిలివారిపాలెంకు చెందిన గాదె శివ సత్యనారాయణ.. మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. దీంతో తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్.. సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సదరు విజ్ఞప్తిని పరిశీలించిన అధికారులు తప్పును సరిదిద్ది శివసత్యనారాయణ కుమార్తెకు జనన ధృవీకరణ పత్రం మంజూరు చేశారు.

అత్యవసర వైద్య సాయం అవసరమైన వారికి అండగా నిలిచి మంత్రి నారా లోకేష్ పలువురి



ప్రాణాలను కాపాడారు. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన సింగపోగు సుశాంతి ఓ ప్రైవేటు ఫార్మసీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. కళాశాల పని నిమిత్తం ఒంగోలు బస్టాండ్ నుంచి ద్విచక్ర వాహనంపై క్విస్ ఫార్మసీ కళాశాలకు వెళు తుండగా జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రగాయమై కోమాలోకి వెళ్లారు. అప్పటికి ఆమె ఆరు నెలల గర్భవతి. వైద్యసాయం కోసం ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌ను సంప్రదించారు. దీంతో తక్షణమే స్పందించి.. సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.5 లక్షల సాయం అందించి మహిళ ప్రాణాలు నిలిపారు.

### విశేష స్పందన

ఇప్పుడు కష్టాల్లో ఉన్న వారికి మొదట గుర్తొచ్చేది మంత్రి నారా నారా లోకేష్ ప్రజాదర్బార్. ఇక్కడకు వస్తే చాలు.. తమ సమస్యలకు పరిష్కారం లభించినట్లేనని ప్రజలు విశ్వసిస్తున్నారు. దీంతో ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభిస్తోంది. లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నా సేవా కార్యక్రమాలతో మంగళగిరి ప్రజల మనసు గెలుచుకున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మొదట మంగళగిరి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ ఏర్పాటు చేయగా.. క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా బాధితులు తరలివచ్చి తమ సమస్యలను విన్నవిస్తున్నారు. గత పాలకుల మాదిరిగా ఇక్కడ ఎలాంటి బారికేడ్లు, పరదాలు లేవు. ప్రజల కోసం తమ ఇంటి ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయనే హామీని మంత్రి లోకేష్ నిలబెట్టుకున్నారు. ఉండవల్లి నివాసానికి చేరుకుంటున్న ప్రజలను ఉదయం 8 గంటలకు స్వయంగా కలుసుకుని.. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వినతులు స్వీకరిస్తున్నారు. జిల్లాల పర్యటనలోనూ ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజలకు భరోసా ఇస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే విజ్ఞప్తులనూ స్వీకరించి పరిష్కరిస్తున్నారు.

### గల్ఫ్ బాధితుల జీవితాల్లో వెలుగులు

బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారికి నేనున్నానంటూ మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. చాలీచాలని జీతాలతో, అక్రమ నిర్బంధాలకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమను రక్షించి స్వస్థలాలకు చేర్చాలని సోషల్ మీడియా వేదికల ద్వారా బాధితులు చేసిన విజ్ఞప్తులకు మానవత్వంతో స్పందించారు. గల్ఫ్‌లో చిక్కుకున్న దాదాపు 21 మందిని రాష్ట్రానికి రప్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. ముగిసిపోయిందనుకున్న తమ జీవితాలకు మంత్రి లోకేష్ ప్రాణం పోశారంటూ వారంతా కన్నీటితో కృతజ్ఞతలు తెలిపారు.

### సత్వర పరిష్కారానికి కృషి

సోషల్ మీడియా, ప్రజాదర్బార్ వినతుల్లో వచ్చే సమస్యల సత్వర పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. తానే స్వయంగా మంత్రులతో మాట్లాడి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రతి కేబినెట్ సమావేశంలో అప్పటివరకు తాను స్వీకరించిన విజ్ఞప్తులను మంత్రులకు అందజేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తమ కష్టాలకు, సమస్యలకు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ ద్వారా పరిష్కారం లభిస్తుండటంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# నేడు చదువుల పండుగ




- రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు
- బాపట్ల మున్సిపల్ హై స్కూల్ సమావేశానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్
- ఆయా పాఠశాలల్లో హాజరుకానున్న ప్రజాప్రతినిధులు
- విద్యా ప్రమాణాల మెరుగుదలే లక్ష్యం

అమరావతి (చైతన్యరథం): పిల్లల బంగారు భవిష్యత్తు, నాణ్యమైన చదువుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో శనివారం మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు (పీటీఎం) నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రుల సహకారం, భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకే సారి ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులను పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షించేందుకు, ప్రైవేటు పాఠశాలల కంటే ఉత్తమంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు నిర్వహిస్తున్న ఈ సమావేశాల కోసం అన్ని ప్రభుత్వ పాఠశాలలు సిద్ధమవుతున్నాయి. బాపట్ల మున్సిపల్ హై స్కూల్‌లో జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ హాజరవుతారు. ఇతర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, జెడ్పీ ఛైర్మన్లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సర్పంచులు, తదితర ప్రజాప్రతినిధులు వారికి దగ్గరలో ఉన్న పాఠశాలలో జరిగే సమావేశాల్లో పాల్గొంటారు. తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, సంబంధిత పాఠశాలల్లో చదివిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) సభ్యులు, దాతలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రభుత్వం కోరుతోంది. ఇటువంటి కార్యక్రమాన్ని ఇప్పటికే చిన్న రాష్ట్రమైన ఢిల్లీలో నిర్వహించారు. పెద్ద రాష్ట్రాల్లో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పీటీఎంలు నిర్వహిస్తారు.

### సమావేశాలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు పాటించాల్సిన కొన్ని సూచనలు

1. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ అన్ని స్థాయిలలో ఉన్న నాయకులు రాజకీయాలకు అతీతంగా విధిగా పాల్గొనాలి.
2. సమావేశంలో విద్యారంగం గురించి మాత్రమే ప్రసంగించాలి.
3. స్వీయ క్రమశిక్షణ పాటించడం ద్వారా తమ నాయకత్వ లక్షణాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకునేలా నేతలు మార్గదర్శనం వహించాలి.
4. ప్రజాప్రతినిధులందరూ ఒకే పాఠశాలలో కాకుండా, వారివారి గ్రామాల పరిధిలోని పాఠశాలల్లో మాత్రమే పాల్గొనడం వల్ల అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం విజయవంతమై లక్ష్యం నెరవేరుతుంది.
5. పిల్లల చదువు మెరుగుపడటానికి, పాఠశాల అభివృద్ధికి సూచనలు, సలహాలు, సహకారం తెలియజేసేలా ప్రసంగాలు ఉండాలి.
6. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న తల్లితండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలపడం సందర్భోచితం.
7. రాజకీయ పార్టీలు, వివిధ భావజాలాలకు సంబంధించిన కండువాలు, దుస్తులు, టోపీలు ధరించి సమావేశానికి హాజరు కారాదు.
8. మంత్రి వస్తున్నారని, ఎమ్మెల్యే వస్తున్నారని అంతా ఒకే పాఠశాల సమావేశానికి వెళ్లరాదు. ప్రజా ప్రతినిధులు తమ ఊరి పాఠశాలలో జరిగే సమావేశానికి హాజరై విజయవంతం చేయాలి.
9. రాజకీయపార్టీల ఫ్లెక్సీలు, బేనర్లు, వ్యక్తుల ఫోటోలు సమావేశం వద్ద కానీ, స్వాగతాలుగా కానీ ప్రదర్శించరాదు.
10. తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఆహ్వానితులు కాకుండా ఇతరులకు సమావేశాలకు అనుమతి లేదు.



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విశాఖ పార్టీ కార్యాలయంలో బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

## బాబా సాహెబ్‌కు సీఎం ఘన నివాళి



అమరావతి (చైతన్య రథం): భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికపై పోస్టు పెడుతూ.. 'బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతోమందికి ఆదర్శప్రాయుడు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారు. భావితరాలకు స్ఫూర్తిదాతగా నిలిచారు. దళితజాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ ప్రాత:స్మరణీయుడు. ఆయన చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలి. ఆయన వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరూ తీసుకోవాలి. అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి' అని పేర్కొన్నారు.

### అంబేద్కర్‌కు మంత్రి లోకేష్ నివాళి

అమరావతి(చైతన్యరథం):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వకంగా నివాళులర్పించారు. అంబేద్కర్ మహాశయుని ఆశయాల సాధనకు కృషి చేద్దామని పిలుపు ఇచ్చారు.

మంత్రి లోకేష్ ఆదేశాలతో

## దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

- ప్రజాదర్బార్‌లో విజ్ఞప్తికి స్పందించి అండగా నిలిచిన మంత్రి

అమరావతి (చైతన్యరథం): దైనందిన జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు ట్రైసైకిళ్లు అందించి ఆదుకోవాలంటూ దివ్యాంగులు చేసిన విజ్ఞప్తికి మంత్రి నారా లోకేష్ మానవత్వంతో స్పందించారు.

అక్టోబర్ 18న విశాఖలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో భీమునిపట్నం పెద్ద నాగమయ్యపాలెంకు చెందిన రీసు చిన్న, రీసు సంధ్య, రీసు సాయి.. మంత్రి లోకేష్‌ను కలిశారు. తమకు పూర్తిస్థాయి అంగవైకల్య పింఛనుతో పాటు ట్రైసైకిళ్లు అందించాలని విన్నవించారు. తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్ ట్రై సైకిళ్ల పంపిణీకి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో విశాఖ టీడీపీ నేతల సమక్షంలో శుక్రవారం దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందించారు. తమ విజ్ఞప్తికి స్పందించి అండగా నిలిచిన మంత్రి లోకేష్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# నా ఎస్సీలంటూనే.. జగన్ వెన్నుపోటు

## - మంత్రి నిమ్మల ధ్వజం

- అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా 24వ సారి మంత్రి రక్తదానం
- విజయవాడ ప్రభుత్వాస్పత్రి తనిఖీ
- రోగుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి





అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో దళితులకు జగన్ రెడ్డి అన్ని విధాలుగా ద్రోహం చేశారని రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. గత టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను రద్దు చేసి దళితులకు వెన్నుపోటు పొడిచిన జగన్ రెడ్డికి ఆ వర్గాల గురించి మాట్లాడే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత 18 సంవత్సరాలుగా పాలకొల్లులో అంబేద్కర్ వర్ధంతి రోజున ధర్మారావు ఫౌండేషన్ ద్వారా నిమ్మల రామానాయుడు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. అదే రోజున శిబిరంలో ఆయన కూడా రక్తదానం చేస్తూ వస్తున్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కూడా పాలకొల్లు అంబేద్కర్ భవనంలో 101వ రక్తదాన శిబిరం నిర్వహించారు. విజయవాడలో ఉన్న మంత్రి నిమ్మల.. తన క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ప్రభుత్వాసుపత్రికి వెళ్లి 24వ సారి రక్తదానం చేశారు. తరువాత ఆస్పత్రిని తనిఖీ చేసి, రోగులతో మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ, రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలను తూ.చ తప్పకుండా తెలుగుదేశం పార్టీ అమలు చేస్తోందన్నారు. దేశంలో మొదటి సారిగా దళిత వ్యక్తి జీఎంసీ బాలయోగిని లోక్‌సభ స్పీకర్ గానూ, ప్రతిభా భారతిని శాసనసభ స్పీకర్‌గా చేసిన ఘనత కూడా టీడీపీదేనని తెలిపారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీగా దళిత బిడ్డ కాకి మాధవరావును, జస్టిస్ పున్నయ్య నేతృత్వంలో ఎస్సీ కమీషన్ ను ఏర్పాటు చేయడం ద్వారా నాడు చంద్రబాబు అంబేద్కర్ స్ఫూర్తితో పని చేశారని తెలిపారు. ఇక నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా నాడు ఎన్టీఆర్ ఉన్నప్పుడే అంబేద్కర్‌కు భారతరత్న పురస్కారం ఇచ్చి గౌరవించారని గుర్తు చేశారు.

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎస్సీ సబ్‌ప్లాన్ ను సమర్థవంతంగా అమలు చేస్తే, ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్ళించిందని విమర్శించారు. నా ఎస్సీ, నా ఎస్టీ అని పైకి చెబుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన 27 దళిత సంక్షేమ పథకాలను రద్దు చేసి జగన్ దళిత జాతికి వెన్నుపోటు పొడిచాడని దుయ్యబట్టారు. ఒక దళిత వ్యక్తిని వైసీపీ ఎమ్మెల్సీ చంపేసి, మృత దేహాన్ని ఇంటికి డోర్ డెలివరీ చేస్తే, అతనికి సన్మానం చేసిన ఘనుడు జగన్ అని మండిపడ్డారు.



## అవినీతి కేసుల్లో పీకల్లోతు ఇరుక్కుని నీతిపాఠాలా?

- విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి
- సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదు
- బియ్యం, కాకినాడ పోర్టు స్కాంలు బయటపడటంతో తోడుదొంగల వెన్నులో వణుకు
- అన్ని కుంభకోణాలు వెలుగులోకి తెస్తాం
- మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం



అమరావతి (చైతన్యరథం): అవినీతి కేసుల్లో పీకల్లోతు ఇరుక్కున్న వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. సీఎం చంద్రబాబు గురించి అడ్డదిడ్డంగా మాట్లాడితే సహించేది లేదని విజయసాయిరెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం మొత్తాన్ని జగన్‌రెడ్డి నాశనం చేశారని ధ్వజమెత్తారు. తోడు దొంగలు, జైలు పక్షుల గత ఐదేళ్ల దోపిడీ బయట పడుతుందనే భయంతో ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం చంద్రబాబు వయసు గురించి మాట్లాడే ముందు.. ఆయన రాష్ట్రం కోసం పడుతున్న తాపత్రయం గురించి మాట్లాడే ధైర్యం ఉందా అని విజయసాయి రెడ్డికి సవాల్ విసిరారు. 74 ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు రాష్ట్రానికి పెట్టుబడుల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా రోజులో 18 గంటలకు పైగా శ్రమిస్తున్నారు. యువకుడు అని చెప్పుకునే జగన్ జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేశాడు. అలాంటి వ్యక్తి గురించి తిక్కతిక్కగా వాగితే విజయసాయి సహా వైసీపీ బ్యాచ్ మొత్తానికి ప్రజలే బడిత పూజ చేస్తారని మంత్రి కొల్లు స్పష్టం చేశారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అన్ని రంగాల్లో స్కాములు తప్ప ఎక్కడైనా అభివృద్ధి అనేది ఉందా? రైస్ స్కాం, కాకినాడ పోర్టు స్కాం బట్టబయలు కావడంతో తోడు దొంగలు జగన్,విజయసాయి వెన్నులో వణుకు మొదలైందని ఎద్దేవా చేశారు. త్వరలోనే మీ ప్రతి స్కామును బయట పెడతాం. ఇప్పటికే 12 సీబీఐ, 9ఈడీ కేసుల్లో ఉన్న జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి లాంటి వారికి చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హతలేదని గుర్తుంచుకోవాలి. మీ అరాచకానికి ప్రతిఫలంగా ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలి. లేకుంటే ప్రజలే తన్ని తరిమే రోజులు వస్తాయని గుర్తుంచుకోవాలి. చంద్రబాబు గురించి మాట్లాడే ముందు విజయసాయిరెడ్డి తనపై ఉన్న కేసుల గురించి సమాధానం చెప్పాలని మంత్రి రవీంద్ర సవాల్ విసిరారు.

## రాష్ట్ర పంచాయతీలకు నాలుగు కేంద్ర పురస్కారాలు



- నాలుగు విభాగాల్లో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ అవార్డులు
- అవార్డులు పొందిన పంచాయతీలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు

అమరావతి (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం అందించే 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్' అవార్డుల్లో నాలుగు విభాగాల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి నాలుగు పంచాయతీలు అగ్ర స్థానంలో నిలిచి పురస్కారాలు కైవసం చేసుకున్నాయి. హెల్దీ పంచాయత్ విభాగంలో చిత్తూరు జిల్లాలోని బొమ్మ సముద్రం, వాటర్ సఫిషియెంట్ విభాగంలో అనకాపల్లి జిల్లాలోని న్యాయంపూడి, క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో అనకాపల్లి జిల్లాలోని తగరంపూడి, సోషల్లీ సెక్యూర్డ్ పంచాయత్ విభాగంలో ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్ళ పంచాయతీలు అవార్డులు పొందాయి.

పురస్కారాలు పొందిన పంచాయతీలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్‌అభినందనలు తెలిపారు. పంచాయతీల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం.. ఈ క్రమంలో రాష్ట్రంలో పంచాయతీలు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తిదాయకంగా ఉంటున్నాయి.. పురస్కారాలు సాధించి గొప్ప విజయాన్ని పొందిన పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, సిబ్బందికీ అభినందనలు.. క్షేత్ర స్థాయిలో స్థానిక సంస్థల పాలనను బలోపేతం చేసి సుస్థిర అభివృద్ధి సాధనకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా మన రాష్ట్ర గ్రామ పంచాయతీలు దృఢ చిత్తంతో, అంకిత భావంతో పని చేస్తున్నాయని పవన్ అభినందించారు.



## రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

### - మంత్రి నాదెండ్ల

అమరావతి (చైతన్యరథం): ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం సేకరిస్తోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. అన్నం పెట్టే రైతన్నకు కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తోందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించే పంటను ప్రభుత్వం పూర్తిస్థాయిలో సేకరిస్తోందని తెలిపారు. శుక్రవారం సాయంత్రానికి రూ. 2,719.93 కోట్లతో 1,70,178 మంది రైతుల నుంచి 11,81,449 మెట్రిక్ టన్నులు సేకరించిం దని తెలిపారు. సేకరించిన ధాన్యానికి కేవలం 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమచేస్తూ ఇది రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలిచిందని ఉద్ఘాటించారు.

# ప్రజల గుండెల్లో దేవాలయం

# టీడీపీ కేంద్ర కార్యాలయం



- సమస్యల పరిష్కార వేదికగా సేవలు
- స్వచ్ఛంద సంస్థలా ఆపన్నులకు అభయహస్తం
- నాయకులను తయారుచేసే కర్మాగారం
- నిరుద్యోగ యువతకు దారి చూపే మార్గదర్శి
- కార్యాలయ 5వ వార్షికోత్సవ వేడుకల్లో నాయకులు

మంగళగిరి(చైతన్యరథం): సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం..తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడమే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లక్ష్యమని టీడీపీ నేతలు పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కారాలయ 5వ వార్షికోత్సవ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నేతలు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కేంద్ర కార్యాలయం గుండెకాయ.. దేశంలో ఏ పార్టీ కార్యాలయ ప్రజలకు భోజనం పెట్టి వారి సమస్యలను పరిష్కరించడం లేదు.. కేవలం ఒక్క టీడీపీ కార్యాలయంలోనే ఇలా జరుగుతుందని తెలిపారు. టీడీపీ నేతలు, పార్టీ కార్యాలయ సిబ్బంది కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రతినిత్యం కార్యకర్తలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచే యాలని సూచించారు. శత వసంతాల పాటు పార్టీ వర్ధిల్లేలా అన్న ఎన్టీఆర్ ఆశయ స్ఫూర్తితో ముందుకువెళ్లాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలు పరిష్కరించే దేవాలయం గా ప్రజల గుండెల్లో టీడీపీ కేంద్రాలయం ఉంటుందన్నారు. అటువంటి దేవాలయంపై దుర్మార్గులు చేసిన దాడికి తగిన మూల్యం చెల్లించుకుంటున్నారని తెలిపారు. టీడీపీ ఒక రాజకీయ పార్టీలా కాకుండా ప్రజలకు సేవచేసే స్వచ్ఛంద సంస్థలా పనిచేస్తుంది.. ప్రజలకు పేదరికాన్ని దూరం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపి.. తెలుగువారి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలన్నదే చంద్రబాబు లక్ష్యమన్నారు. టీడీపీకి తిరుగు లేదని.. తెలుగుజాతి ఉన్నంత వరకు పార్టీ ప్రజాసేవలో ఉంటుందన్నారు. సేవతో పాటు నాయకులను తయారు చేసే కర్మాగారం టీడీపీ అని కొనియాడారు. టీడీపీలో నాయకులకు కొరతలేదని.. పార్టీలో పనిచేస్తున్నందుకు తాము గర్వపడుతున్నామని తెలిపారు.

## సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా

కార్యకర్తల కుటుంబాల శ్రేయస్సు కోసం దేశంలోనే మొట్టమొదటిసారి సభ్యత్వంతో కార్యకర్తలకు బీమా సదుపాయం కల్పించిన గొప్ప తెలుగుదేశం...సాధారణ సభ్యత్వ రుసుము రూ.100 కాగా ఈ ఏడాది నుంచి కొత్తగా శాశ్వత సభ్యత్వం రూ.లక్షతో ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుని ప్రతిఒక్కరూ తాము ఉన్న చోట నుంచే మొబైల్, కంప్యూటర్, ట్యాబ్‌ల ద్వారా సభ్యత్వ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. వాట్సప్, టెలిగ్రాం, మన టీడీపీ యాప్‌తో కూడా కొత్త సభ్యత్వం తీసుకోవ చ్చున్నారు. పాత సభ్యత్వం రెన్యువల్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. పార్టీ క్రియాశీలక సభ్యులకు అందించే బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడం జరిగింది. అనుకోని ప్రమాదాల్లో కార్యకర్తలు మృత్యువాత పడితే ఆ కుటుంబం రోడ్డున పడకుండా బీమా భరోసాగా నిలుస్తుందని తెలిపారు. ప్రమాద బీమా కింద ఇప్పటివరకు 5,144 మందికి రూ.102.26 కోట్లు అందించినట్లు వివరించారు. సహజ మరణం, ఇతర సమ స్యలపై 4,874 మందికి రూ.18 కోట్లు పార్టీ సాయం చేసిందని తెలిపారు.

## పేద విద్యార్థుల చదువుకు సాయం.. నిరుద్యోగులకు భరోసా

విద్యార్థుల చదువుకు పెద్దపీట వేస్తూ 1,670 మందికి రూ.2.35 కోట్లు, విదేశాల్లో చదువుతున్న విద్యార్థులు 180 మందికి ఎన్టీఆర్, ఇతర విద్యాసంస్థల ద్వారా 4,732 మందికి సాయం చేశామని పేర్కొన్నారు. విద్యతోనే సమాజంలో అసమానతలు తొలగి కుటుంబాల్లో పేదరికం పోతుందన్నారు. యువతలో నైపుణ్యం పెంచేందుకు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పార్టీ కార్యాలయంలో ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో గత మూడేళ్ల నుంచి శిక్షణ తరగతులు నిర్వహించి దేశ విదేశాల్లో విద్య, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ 1987 మంది శిక్షణ ఇవ్వగా 870 మంది ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. వీరిలో విదేశాలలో ఉద్యోగాలు పొం దిన వారు 200 మంది ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు ఎం.ఎ.షరీఫ్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, కౌన్సిల్ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి పీతల సుజాత, ఎమ్మెల్యే గల్లా మాధవి, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, కార్పొరేషన్ల చైర్మన్లు ఆనం వెంకట రమణారెడ్డి, నీలాయపాలెం విజయకుమార్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి దాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రహ్మం చౌదరి, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, రిసెప్షన్ సభ్యులు హాజీ హసన్ బాషా, నేతలు కోడూరు అఖిల్, దేవినేని శంకర్‌నాయుడు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్, తెలుగురైతు ప్రధాన కార్యదర్శి బి.శివసాంబరెడ్డి, ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ రాజశేఖ ర్, దామోదర్‌రాజు, మునిరత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో వర్ధంతి ◆ బాబా సాహెబ్‌కు నివాళులర్పించిన నేతలు




మంగళగిరి(చైతన్యరథం): రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. బలహీన వర్గాల ఉన్నతికి, అట్టడుగు వర్గాల అభివృద్ధికి, భారతావని శ్రేయస్సు కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర వహించి సమసమాజ స్థాపనకోసం ఆయన కృషి హర్షణీయమన్నారు. అంటరాని తనాన్ని నిర్మూలించి అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం ఆదర్శనీయమన్నారు. అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని సమాజంలో అసమానతలను నేటి యువత రూపుమా పాలని పిలుపునిచ్చారు. భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప లిఖిత ర్యాజ్యాంగ మన్నారు. ముస్లింలకు ఖురాన్, హైందవులకు భగవద్గీత, క్రిస్టియన్లకు బైబిల్‌లు పవిత్ర గ్రంథాలు అయితే భారత ప్రజలు ఆచరించే పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగమన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు ఎం.ఎ.షరీఫ్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, కౌన్సిల్ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి పీతల సుజాత, ఎమ్మెల్యే గల్లా మాధవి, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, చైర్మన్లు అనం వెంకటరమణారెడ్డి, నీలాయపాలెం విజయకుమార్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రహ్మం చౌదరి, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, రిసెప్షన్ సభ్యులు హాజీ హసన్ బాషా, నేతలు కోడూరు అఖిల్, దేవినేని శంకర్‌నాయుడు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి బి.శివసాంబరెడ్డి, ఎన్‌ఆర్‌ఐ వింగ్ కోఆర్డినేటర్ రాజశేఖర్, దామోదర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# పులిచింతల ముంపు పరిహారం నొక్కేశారు..

- 45 మంది అక్రమార్కులకు అధికారుల అండ
- ప్రజావినతుల్లో పులిచింతల నిర్వాసితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన పీతల సుజాత, కొమ్మాలపాటి

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. శుక్రవారం నుంచి గ్రామాల్లోనే రెవెన్యూ సదస్సులు ప్రారంభం అయ్యాయని.. ప్రజలు భూ సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలని సూచించారు. అక్కడ పరిష్కారం కాని పక్షంలో టీడీపీ కేంద్ర కార్యాలయానికి రావాలని తెలిపారు. గుంటూరు జిల్లా బెల్లంకొండ మండలం ఎమ్మాజీ గూడెంకు చెందిన పులిచింతల నిర్వాసితులు తమ సమస్యను వివరిస్తూ తమ గ్రామంలో ముంపు బాధితుల పరిహార పంపిణీలో అవకతవకలు జరిగాయని ఫిర్యాదు చేశారు. 45 మంది అక్రమార్కులకు ఆధికారులు అప్పనంగా డబ్బులు కట్టబె ట్టారని..దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

– అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం స్టాక్ పాయింట్‌లో రేషన్ బియ్యం గోడౌన్ నుంచి రేషన్ మాఫియా బియ్యాన్ని తరలిస్తున్నారని ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించు కోకపోవడంతో నిందితులు తమను చంపేస్తామని బెదిరిస్తున్నారని పొలినాటి వీరబా బు ఫిర్యాదు చేశాడు. అధికారులు రేషన్ మాఫియాను పట్టుకుని వారిపై కఠిన చర్య లు తీసుకోవాలని కోరారు.

– బాపట్ల జిల్లా నగరం మండలం అల్లపర్రు గ్రామానికి చెందిన తూమాటి శ్రీనివాసరావు సమస్యను వివరిస్తూ తాము కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న పొలంలో అక్రమంగా మట్టిని తోలడమే కాకుండా తమపై వంకాయల సురేష్, అతని భార్య దాడికి దిగారని ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమిని తమకు దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

– తన స్థలంలో రోడ్లు వేస్తూ కాలువలు తవ్వుతున్నారని.. అక్రమాన్ని ప్రశ్నిస్తే తమను బెదిరిస్తున్నారని విజయనగరం జిల్లా కొత్తవలస మండలం కొత్తవలసకు చెం దిన తీగల వెంకట రమణాజీరావు ఫిర్యాదు చేశారు. భూ కబ్జాదారుల నుంచి తమకు ప్రాణహాని ఉందని..న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.



– ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని.. నూత న భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి విద్యార్థుల సమస్యలను పరిష్క రించా లని తూమాటి అచ్చయ్య విజ్ఞప్తి చేశాడు.




# అగ్రగామిగా నూజివీడు ట్రిపుల్ ఐటీ

**- తీర్చిదిద్దుతామని మంత్రి పార్థసారథి హామీ**

నూజివీడు (చైతన్యరథం): నూజివీడులోని ట్రిపుల్ ఐటీని దేశంలోనే నెంబర్ 1 ఇనిస్టిట్యూట్‌గా తీర్చిదిద్ది దేశానికి సాంకేతిక నైపుణ్యం కలిగిన విద్యార్థులను అందించాలనే ఉద్దేశంతోనే అమెరికా నుండి పారాబోలా-9 సాఫ్ట్‌వేర్ సంస్థను ఇక్కడ స్థాపించామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఏర్పాటు చేసిన పారాబోలా- 9 కేంద్రాన్ని ఈ కేంద్రాన్ని శుక్రవారం మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన సాంకేతిక విద్యను అందించి సాఫ్ట్‌వేర్ నిపుణులుగా తీర్చిదిద్దవచ్చన్నారు. నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి వేల మంది విద్యార్థులను సాఫ్ట్‌వేర్ నిపుణులుగా తీర్చిదిద్ది, నియోజకవర్గాన్ని సాఫ్ట్‌వేర్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. హైదరాబాదు, బెంగళూరు, చెన్నయ్ తదితర నగరాలకు నైపుణ్యం కలిగిన సాఫ్ట్‌వేర్ విద్యార్థులను ఈ ఇనిస్టిట్యూట్ ద్వారా అందించాలన్నారు. ఈ ఇనిస్టిట్యూట్‌ను పెద్ద పెద్ద నగరాలకు అనుసంధాన సంస్థగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు ప్రపంచ ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ సంస్థల్లో సులువుగా ఉద్యోగం సంపాదించవచ్చన్నారు. ఈ సంస్థ ద్వారా విద్యార్థులకు నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో మంచి సాంకేతిక విద్యను అందిస్తారని, దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, రాజకీయలకతీతంగా ఈ ఇనిస్టిట్యూట్ నడపాలని అధ్యాపకులకు, సిబ్బందికి మంత్రి సూచించారు. తనకున్న దేశ, విదేశాల పరిచయాలతో నూజివీడు అభివృద్ధికి ఈ సాఫ్ట్‌వేర్ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేయించామన్నారు. కరోనా తరువాత సాఫ్ట్‌వేర్ రంగంలో సగానికి పైగా వర్క్ ఫర్ హోమ్ జాబ్ చేస్తున్నారని, ఈ ఇనిస్టిట్యూట్ ద్వారా నైపుణ్యం పొంది ఇంటి దగ్గరనుండే జాబ్ చేసుకొనే అవకాశం వుంటుందని మంత్రి తెలియచేసారు. ఇప్పటికే నూజివీడు ట్రిపుల్ ఐటీలో మెస్, క్యాంటీన్, శానిటేషన్, సహా పలు సమస్యలను పరిష్కరించామన్నారు. త్వరలో క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తానని, సోలార్ విద్యుత్‌తో వేడినీరు, సురక్షిత తాగునీరు అందించి విద్యార్థుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని మంత్రి




హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారబోలా-9 సంస్థ ప్రతినిధులు, యువ పారిశ్రామిక వేత్త కొలుసు నితిన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సాగులో సాంకేతికతకు ప్రాధాన్యం

- **మంత్రి సవిత వెల్లడి**
- **రాయితీ పై డ్రిప్, స్ప్రింక్లర్ల పనిముట్లు పంపిణీ చేసిన మంత్రి**
- **తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు ప్రభుత్వ లక్ష్యం**
- **ప్రజల ఆస్తులు, భూముల పరిరక్షణకే రెవెన్యూ సదస్సులు**



పుట్టపర్తి (చైతన్యరథం): వ్యవసాయ ఉత్పత్తుల పెంపే లక్ష్యంగా వ్యవసాయంలో తమ ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని కొత్తచెరువు గ్రామంలో ప్రభుత్వ రాయితీ పై డ్రిప్, స్ప్రింక్లర్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా 145 మంది రైతులకు కోటీ 38 లక్షల రూపాయల విలువ చేసే డ్రిప్, స్ప్రింక్లర్ల పనిముట్లు అందజేశారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా తమ ప్రభుత్వం అడుగులేస్తోందన్నారు. ఇందు కోసం రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. దీనిలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలో చిన్న, సన్న, పెద్ద రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై డ్రిప్, స్ప్రింక్లర్ల పనిముట్లు అందజేస్తోందన్నారు. జిల్లాలో 3.020 హెక్టార్ల విస్తీర్ణంలో 2758 మంది రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ల పనిముట్లను 90, 70 శాతం సబ్సిడీపై అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పలు ప్రాంతాల రైతులకు ఈ పనిముట్లు అందజేశామన్నారు. 145 మంది రైతులకు కోటీ 38 లక్షల రూపాయల విలువ చేసే పనిముట్లు అందజేస్తున్నామన్నారు. ఇందులో ప్రభుత్వం మంజూరు చేసిన రాయితీ రూ.1,14.92,049లు కాగా, రైతులు తమ వాటాగా 29,56,062లు చెల్లించారన్నారు. అన్ని రంగాల్లోనూ సాంతికేతకు పెద్ద పీట వేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు వ్యవసాయంలోనూ ఆధునిక టెక్నాలజీని వినియోగానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. సాగులో డ్రోన్‌ల వినియోగాన్ని పెంచామన్నారు. సీఎం చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలతో యువత కూడా వ్యవసాయంపై మొగ్గు చూపుతోందని, ఇది సంతోషకర విషయమని మంత్రి ఆనందం వ్యక్తంచేశారు. ఒక వైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తూనే మరో వైపు రైతుల కోసం చంద్రబాబు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పొలం పిలుస్తోంది, రెవెన్యూ సదస్సులు ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ఇప్పటికే రైతులకు లబ్ది కలిగేలా వ్యవసాయ ఉత్పత్తులను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

### రైతు ద్రోహి జగన్

గత వైసీపీ పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరి బిగించాలని జగన్ చూశాడన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి చీకటి చట్టాన్ని తీసుకొచ్చి, రైతులు, ప్రజల ఆస్తులు కొట్టేయాలని చూశాడన్నారు. ఐదేళ్ల కాలంలో ఏనాడూ రైతుల బాగోగులు పట్టించుకోని రైతు ద్రోహి జగన్ అని మంత్రి సవిత మండిపడ్డారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసిందన్నారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించబోమని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారని మంత్రి గుర్తుచేశారు. రైతులకు జగన్ పెట్టిన ధాన్యం కొనుగోలు బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. కేవలం ఐదు నెలల కాలంలో రైతులకు మేలు కలిగేలా తమ ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుందన్నారు.

### భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు




గత జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో ఇష్టారాజ్యంగా భూ కబ్జాలను ప్రోత్సహించిందని మంత్రి సవిత ఆరోపించారు. ఎందరో అమాయకుల భూములను, ఆస్తులను కాజేశారన్నారు. అటువంటి సమస్యలతో పాటు, భూ రీ సర్వేలోని లోపాలను సరిదిద్దడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. రైతులు, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించనున్నామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

### కార్పొరేట్ కు దీటుగా బీసీ హాస్టళ్లు

కార్పొరేట్ విద్యా సంస్థల హాస్టళ్లకు దీటుగా బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. హాస్టళ్ల అభివృద్ధికి నిధుల కేటాయించామన్నారు. ఇప్పటికే జగన్ ప్రభుత్వం బకాయి పెట్టిన డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు బిల్లులు చెల్లించామన్నారు. ఎప్పటికప్పుడు హాస్టళ్లలో తనిఖీలు నిర్వహిస్తూ.. సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చెత్త మీద కూడా పన్ను వేసిన జగన్.



పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో ఇళ్లు, దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర వ్యాపార, వాణిజ్య సంస్థల నుంచి రోజూ సేకరించిన చెత్తను, డంపింగ్ యార్డ్ లో సేకరించిన చెత్తలోంచి వస్తువులను 'రీ సైక్లింగ్'కి ఉపయోగపడేలా స్క్రీనింగ్ చేసే వాహనాన్ని మంత్రి సవిత శుక్రవారం ప్రారంభించారు. ఇందులో తడి చెత్తతో తయారైన ఎరువులను రైతులకు, నర్సరీలకు సరఫరా చేస్తారు. రైతులకూ అందుబాటు ధరల్లో విక్రయిస్తారు. బయోగ్యాస్ ప్లాంట్ల నిర్వహణకూ వ్యర్థాలు సరఫరా చేస్తారు. సేకరించే చెత్తలో నుంచి వచ్చే ప్రతి వస్తువును తిరిగి వినియోగించేలా చేస్తారని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు మన్నవ మోహనకృష్ణ నివాళులు

గుంటూరు (చైతన్యరథం): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళి, టీఎన్‌టీయూటీసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుంటుపల్లి శేషగిరిరావు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి షైక్ బాజీ, నైజాం బాబు, మన్నవ రఘు, సయ్యద్ ఫరూక్, తదితరులు పాల్గొన్నారు.



# విజయసాయి రెడ్డిని అరెస్ట్ చేయాలి

**- సీఎం చంద్రబాబుపై దుర్భాషలా**
**- సుమోటోగా కేసు నమోదు చేయాలి**
**- టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రహ్మం డిమాండ్**

అమరావతి (చైతన్యరథం): వైసీపీ బ్రోకర్, ఎంపీ విజయసాయిరెడ్డిపై హోం శాఖ వెంటనే సుమోటోగా కేసు ఫైల్ చేసిచర్యలు తీసుకోవాలని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రహ్మం డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అవాకులు చవాకులు పేలిన విజయసాయిరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. నాలుగున్నర ఏళ్ల తర్వాత కాదు ఇక ఈ రాష్ట్రంలో వైసీపీ ఎప్పటికీ అధికారంలోకి రాదని బ్రహ్మం స్పష్టం చేశారు. బ్రోకర్ విజయసాయికి సీఎం చంద్రబాబు నాయుడుని విమర్శించే నైతిక హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులందరికీ కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. కాకినాడ సెజ్ అంశం ఒక్కటే కాదు.. వైజాగ్ లో విజయసాయి చేసిన భూదందాలు సైతం త్వరలోనే బయటకు వస్తాయి. కొత్త సంవత్సరంలో జైలుకు పోవడానికి విజయ సాయి రెడ్డి సిద్ధంగా ఉండాలని బ్రహ్మం ధ్వజమెత్తారు.

# భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

◆మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టీకరణ

◆రెవిన్యూ సదస్సులను ప్రారంభించిన మంత్రి

పాలకొండ (చైతన్యరథం): పాలకొండ మండలం కొండాపురంలో శుక్రవారం మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రెవెన్యూ సదస్సు (ఆర్ఎస్)ను ప్రారంభించారు. "మీ భూమి మీ హక్కు" అనే లక్ష్యంతో డిసెంబర్ 6 నుంచి వచ్చే ఏడాది జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి దృష్టి సారించి భూ పట్టాదారు చట్టాన్ని రద్దు చేశారన్నారు. ప్రభుత్వ లోగోతో భూమి పట్టా పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. "డి" పట్టా సమస్యలు వివాదాలకు ప్రధానమైనవని, వీటిని పరిష్కరించడంలో శ్రద్ధ వహించాలని ఆమె పేర్కొన్నారు. సదస్సులకు, కార్యాలయానికి వచ్చే రైతుల సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని ఆమె కోరారు. ధాన్యం సేకరణ జరిగిన 48 గంటల్లో డబ్బులు చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ఆమె తెలిపారు.

శనివారం నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు హాజరు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పిల్లలను ఆటలు ఆడేందుకు ప్రోత్సహించాలని ఆమె తల్లిదండ్రులను కోరారు. కూర్మసాగరం, జంపరకోట ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, ఇది రైతు ప్రభుత్వమని ఆమె అన్నారు. 14, 15 ఫైనాన్స్ నిధులు విడుదల చేశామని, వాటి ద్వారా మంచి పనులు చేపట్టవచ్చని ఆమె తెలిపారు.



గ్రామపంచాయతీ ప్రతిపాదించిన పనులను మంజూరు చేస్తామని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఉచిత దీపం సిలిండర్లు జారీ చేశామని, రాష్ట్రంలో నెలకొల్పేందుకు చాలా కంపెనీలు ముందుకు వస్తున్నాయని ఆమె తెలిపారు.

పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి మహాకూటమి ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత నాపై ఉందన్నారు.

చంద్ర బాబు నాయుడు హయాంలో తోటపల్లి ఎడమ ప్రధాన కాలువకు రూ.195.34 మంజూరయ్యాయని, గత ఐదేళ్లలో పనులు సక్రమంగా జరగలేదన్నారు. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూ.20 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో డంపింగ్ యార్డు తదితర కొన్ని సమస్యలను పరిష్కరించాల్సి ఉందని, రెవెన్యూ సదస్సుల్లో అందుతున్న సమస్యలపై దృష్టి సారించాలని రెవెన్యూ అధికారులను కోరారు. జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్)లో భూ సమస్యలపై దాదాపు 50 నుంచి 60 శాతం ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. భూమితో ప్రతి ఒక్కరికీ ఇది భావోద్వేగ బంధమని ఆయన అన్నారు.

జిల్లాలో దాదాపు 965 రెవెన్యూ గ్రామాలుండగా వాటి పరిష్కారానికి సదస్సులు నిర్వహించనున్నామని చెప్పారు. చాలా మంది సాధారణ అగ్రిమెంట్‌ను మాత్రమే కలిగి ఉన్నారని, ఇది చట్టబద్ధంగా అధికారం లేనిదని , భూమిని రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఫారం 8 నోటీసు జారీ చేయకుండా వన్ బి అడంగల్‌పై మార్పులు చేయడం జరగదని స్పష్టం చేశారు. భూ హద్దులపై కూడా సర్వే నివేదిక పొందాలని సూచించారు. సదస్సులలో అందజేస్తున్న సేవలన్నీ ఉచితమని ప్రజలకు తెలియజేశారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రతతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ సదస్సులో మంత్రి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. పాలకొండ సబ్ కలెక్టర్, సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి యశ్వంత్‌కుమార్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ఎస్ మన్మధరావు, అర్బన్ స్పెషల్ ఆఫీసర్ సాల్మన్ రాజు, తహశీల్దార్ బాల మురళీకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ కొండబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యం బాయిరెడ్డి ఫౌండేషన్ బాధ్యత

◆ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్పష్టీకరణ

◆ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



శృంగవరపుకోట (చైతన్యరథం): నిరుపేదల ఆరోగ్యం దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలన్న ఆకాంక్షతో అనుభవజ్ఞులైన ప్రముఖ వైద్య బృందం బాయిరెడ్డి ఫౌండేషన్, ఫీనామ్, ఓమ్ని ఆర్కే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఆనందించదగ్గ విషయమని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు. వేపాడ మండలం కొండగంగుపూడి గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల సమీపంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి అత్యుత్తమ సేవలను అందించే ఈ సదావకాశాన్ని చుట్టుపక్కల గ్రామాల కుటుంబ సభ్యులు, పిల్లలు అందరూ హాజరై ఆరోగ్య సేవలను పొందవచ్చని తెలిపారు. ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని తెలిపారు. సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటిపరీక్షలు, నోటి క్యాన్సర్, దంత పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఉచిత మందుల పంపిణీతో పాటు వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వైద్య సేవల కోసం వచ్చే పేదల కోసం రెండు ఆటోలు అందుబాటులో ఉంచి వైద్య శిబిరానికి తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన బోర్డ్ డైరెక్టర్, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు, జనసేన నాయకులు కొండలరావు, బూత్ ఇంచార్జ్ ముమ్ములూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బలహీన వర్గాల వికాసానికి పాటుపడ్డ మహానేత అంబేద్కర్

◆ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నివాళి

శృంగవరపుకోట (చైతన్యరథం): భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎస్.కోట శాసనసభ్యురాలు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శుక్రవారం ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా లక్కవరపుకోట మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర బోర్డు డైరెక్టర్ మళ్ల రామకృష్ణ, మాజీ జెడ్పీటీసి కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి, బుద్ధ అప్పలనాయుడు, గోగాడ నాగభూషణం, తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ రాజేష్, మాజీ ఎంపిటిసి కోట్యాడ రాముడు, మాజీ సర్పంచ్ అప్పలరాజు, బంగారు నాయుడు, అక్కిరెడ్డి వెంకటరమణ, చిన్నికృష్ణ, సిలపరిశెట్టి శేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం

◆మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టీకరణ

◆సేవలన్నీ ఉచితం : జిల్లా కలెక్టర్ అంబేద్కర్

◆రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన మంత్రి

విజయనగరం (చైతన్యరథం): రెవెన్యూ సదస్సుల ద్వారా 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు. గ్రామసభ వద్ద ఏర్పాటు చేసిన అర్జీ నమోదు కౌంటర్, రెవెన్యూ రికార్డుల కౌంటర్, రెవెన్యూ శాశ్వత రికార్డుల కౌంటర్లను అంతకుముందు పరిశీలించారు. సదస్సులో ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని తాసిల్దార్ చదివి వినిపించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలనుంచి వస్తున్న వినతుల్లో ఎక్కువ భాగం భూ సమస్యలేనని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీసర్వే ప్రక్రియలో పలు లోపాలు చోటుచేసుకున్నాయని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సరైన విధానం, మార్గదర్శకాలు లేకుండా, తగిన సమయం ఇవ్వకుండా హడావిడిగా సర్వే చేయించారని అన్నారు. రీసర్వేలో జరిగిన లోపాలపై సుమారు 9వేలకు పైగా దరఖాస్తులు రావడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ తమ భూముల రికార్డులను ఒకసారి పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇది గొప్ప సదవకాశామని, దీనిని వినియోగించుకోవాలని కోరారు. ఈ-గవర్నన్ విధానంలో వాట్సాప్ గవర్నన్ విధానాన్ని మంత్రి లోకేష్ రూపొందిస్తున్నారని, వాట్సాప్ ద్వారానే తమకు కావాల్సిన ధృవపత్రాలను, ఇతర సేవలను పౌరులు పొందవచ్చునని మంత్రి తెలిపారు.



జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రభుత్వ సేవలన్నీ పూర్తిగా ఉచితంగా పొందవచ్చునని, ప్రజలు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 70 శాతానికి పైగా అర్జీలు రెవెన్యూ సమస్యలపైనే వస్తున్నాయని తెలిపారు. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం, సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. జిల్లాలోని 968 రెవెన్యూ గ్రామాల్లో కూడా సదస్సులను నిర్వహిస్తామని చెప్పారు. వీలైనంత వరకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. జిల్లా అధికారులు, డిప్యూటీ కలెక్టర్లతోపాటు అన్ని శాఖల అధికారులను సదస్సులవద్ద అందుబాటులో ఉంచామని తెలిపారు. వచ్చిన అర్జీలను నిర్ణీత వ్యవధిలోగా పరిష్కరిస్తామని చెప్పారు.



జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ మాట్లాడుతూ, రోజుకో గ్రామం చొప్పున మొత్తం 33 రోజులపాటు సదస్సులను నిర్వహించేందుకు షెడ్యూల్‌ను రూపొందించామని తెలిపారు. ప్రతీ అర్జీకి రసీదును అందజేస్తామన్నారు. చిన్న సమస్యపైన కూడా అర్జీ అందజేయవచ్చునని చెప్పారు. సదస్సులు ముగిసిన 45 రోజుల్లోగా వచ్చిన వినతులను పరిష్కరిస్తామని తెలిపారు.

# అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన మహానేత అంబేద్కర్

◆ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ నివాళి

ఏలూరు (చైతన్యరథం): అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏలూరు శాంతినగర్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యాలయం సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహా మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఎస్సీ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అంబేద్కర్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సమర్థవంతమైన పాలన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఏలూరు నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, టీడీపీ ఐదో డివిజన్ ఇన్‌ఛార్జ్ దొడ్డిగర్ల సుభామల్లిక్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

**బహుజన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ : కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు నివాళి**

కాకినాడ (చైతన్యరథం): బహుజన వర్గాల ఆశాజ్యోతి సమసమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జగన్నాథపురం



నరసింహారోడ్ కుంతీదేవి పేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పేరాబత్తుల రాజశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాజ్యాంగంలో నాడు ఆయన కల్పించిన పౌరహక్కులు, ఆదేశిక సూత్రాలు నేటికీ, ఏనాటికీ ప్రజలకు రక్షణగానే నిలుస్తుంటాయని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారని ప్రశంసించారు. అంబేద్కర్ చూపిన మార్గంలోనే మనమందరం ముందుకు కొనసాగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి శివకుమార్, కొల్లాబత్తుల అప్పారావు, సికోటి అప్పలకొండ, మూర్తి, గెద్దం పూర్ణచంద్రశేఖర్, పాలికి నాని, గదుల సాయిబాబా, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, బచ్చు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**శంఖవరం జై యూత్ ఆధ్వర్యంలో...**

శంఖవరం (చైతన్యరథం): పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అంటూ సమాజానికి బోధించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని జై భీమ్ యూత్ నాయకులు గుణపర్తి అపురూప్ అన్నారు. మండల కేంద్రమైన శంఖవరం గ్రామంలో గల అంబేద్కర్ కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద శంఖవరం జై భీమ్ యూత్ సభ్యులు శికోలు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంఖవరం జై భీమ్ యూత్ నాయకులు గుణపర్తి అపురూప్ మాట్లాడుతూ దేశ ప్రజలకు అనేక సేవలందించిన ఘనత ఆయనకే చెందుతుందని అన్నారు. యువత అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత దేశానికి బడుగు బలహీన వర్గాల వారికి సేవలు అందించాలని పిలుపునిచ్చారు.

అనంతరం శంఖవరం గ్రామ దళిత ఉద్యమ నాయకులు, శంఖవరం మాజీ ఉపసర్పంచ్ గుద్దటి నాగేశ్వరరావు మాట్లాడుతూ వెనకబడ్డ తరగతులకు ఓటు, రిజర్వేషన్లు అనే ఆయుధాలు అందించారని కుల రహిత సమాజం కావాలని అంబేద్కర్ కాలనీలో గల యువత అంబేద్కర్ కార్యక్రమాలకు హాజరై ఆయన సిద్ధాంతాలను పాటించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ సభ్యులు కోంకిపూడి అప్పారావు, చెవల మధు, బోడపాటి మణిబాబు, కానేటి సాల్మన్ రాజు, కొంగు రమేష్, కానేటి వెంకటరమణ, రాయి అనిల్, తదితర జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే బియ్యం అక్రమ రవాణా

◆ వైసీపీ దొంగలకు భరోసా కల్పించేందుకే జగన్ యాత్ర

◆ కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు ధ్వజం



కాకినాడ (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం పథకం ప్రకారమే అక్రమంగా రేషన్ బియ్యం తరలించిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలించడంలో ప్రధాన సూత్రధారి కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, అతని తండ్రి భాస్కర్ రెడ్డి, తమ్ముడు వీరభద్రారెడ్డిలు వీరికి సహకరించేది అప్పుడు సీఎం జగన్ అని అన్నారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వనమాడి విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ద్వారంపూడి ఎమ్మెల్యే గాను భాస్కర్‌రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ గాను వీరభద్రారెడ్డి రాష్ట్ర రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు గాను కలసి రేషన్ బియ్యం మాఫియా నిర్వహించారన్నారు . ఈ రేషన్ బియ్యం మాఫియాకు జగన్ సహకరించాడని చెప్పారు. రేషన్ బియ్యం అందించే వాహనాల ద్వారా వీటిని సేకరించి విదేశాలకు తరలించి అక్రమ వ్యాపారాలు చేశారన్నారు.

కాకినాడ నగరంలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి ఎన్నో అక్రమాలు, అరాచకాలు చేశారన్నారు. అవి ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. ద్వారంపూడి అధికారంలో ఉండగా అతనిపై కేసులు పెట్టేందుకు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ద్వారంపూడి చేసిన అక్రమాలను నాడు ఆరోపిస్తే ఇప్పుడు ఆధారాలతో సంబంధిత అధికారులకు అందించామని, అతనిపై చర్యలు ఉంటాయన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 30 వేలు ఇచ్చామని చెప్పుకున్న వాటిలో కనీసం 3వందల ఇళ్ళను కూడా పూర్తి చేయలేని అసమర్థ పాలనని చెప్పారు. వైసీపీ హయాంలో అన్ని శాఖల నిధులను దుర్వినియోగం చేశారని, ప్రస్తుతం ఆ శాఖలకు మంత్రులుగా ఉన్న వారు నిధులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మాజీ సీఎం జగన్ వైసీపీకి చెందిన దొంగలకు ధైర్యం చెప్పేందుకే యాత్ర చేస్తున్నారన్నారు. జగన్ చేసే యాత్ర తొలుత కాకినాడ నుంచే ప్రారంభిస్తే ద్వారంపూడి చేసిన అక్రమాలు ఏమిటో బయటకు తెలుస్తాయన్నారు. నాడు బియ్యం వ్యాపారం చేసుకుంటాం మేము కింగులం అన్న ద్వారంపూడి ప్రస్తుతం మేము చాలా చిన్నవాళ్ళమంటూ చెప్పి తన భేలాతనాన్ని బహిర్గతం చేసుకున్నారన్నారు. అక్రమాలకు వినియోగించుకున్న కాకినాడ పోర్టును తిరిగి కూటమి ప్రభుత్వం హయాంలో మంచి పేరు ప్రఖ్యాతలు నిలుపుతామని ఎమ్మెల్యే వనమాడి చెప్పారు. ఈ సమావేశంలో నగర టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ఒమ్మి బాలాజీ, నాయకులు తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, బచ్చు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



24,408 మంది భారతీయులు, విదేశీయులను

# యుద్ధ ప్రాంతాల నుండి సురక్షితంగా తరలించాం

◆ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడి

◆ లోక్‌సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ: (చైతన్యరథం):: గడిచిన ఐదేళ్లలో ఆఫ్ఘనిస్తాన్, ఉక్రెయిన్, సూడాన్, ఇజ్రాయెల్, హైతీలలో యుద్ధ నేపథ్యంలో చిక్కుకుపోయిన 24,017 మంది భారతీయులు, 391 మంది విదేశీ పౌరులు మొత్తం 24,408 మందిని సురక్షితంగా తరలించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లోక్ సభలో ప్రకటించారు.

గత ఐదేళ్లలో వివిధ అంతర్జాతీయ యుద్ధ ప్రాంతాలలో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తరలించడానికి దౌత్యపరంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం లోక్ సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

ఆపరేషన్ గంగా కార్యక్రమంలో భాగంగా ఉక్రెయిన్ నుంచి 682 మందిని, ఆపరేషన్ కావేరీలో భాగంగా సుడాన్ నుంచి106 మందిని, ఆపరేషన్ అజయ్‌లో భాగంగా ఇజ్రాయిల్ నుంచి 45 మందిని ఏపీకి చెందిన మొత్తం 833 మందిని సురక్షితంగా స్వదేశానికి తరలించినట్లు మంత్రి బదులిచ్చారు.యుద్ధ ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 2021 నుంచి ఇప్పటి వరకు రూ.181.46 కోట్లు ఖర్చు చేశామని. విదేశాలలో ఉన్న భారతీయుల భద్రతకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, అక్కడ చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా తరలించడానికి భారత ప్రభుత్వం దౌత్య మార్గాల ద్వారా ఇతర దేశాలతో సంప్రదింపులు జరుపుతుందని మంత్రి తెలిపారు.గత ఐదేళ్లలో అంతర్జాతీయ యుద్ధ ప్రాంతాల్లో అనవసరమైన ప్రయాణాలను నివారించేందుకు భద్రతా మార్గదర్శకాల మేరకు భారతీయులను హెచ్చరించడానికి, ముఖ్యంగా అస్థిర ప్రాంతాలలో పరిణామాలకు అవసరమైన విధంగా ప్రభుత్వం సలహాలను జారీ చేస్తుందని, విదేశాలలో ఉన్న భారతీయులు ఎప్పటికప్పుడు సంప్రదించడానికి వీలుగా భారతీయ మిషన్లు హెల్ప్ లైన్ నెంబర్లు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు.

## వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం

తాళ్లపూడి: మండలంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి పురస్కరించుకొని శుక్రవారం పలు ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. తాళ్లపూడి, ప్రక్కిలంక, వేగేశ్వరపురం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో సాయంత్రం వల్లీదేవసేన సుబ్రహ్మణేశ్వరస్వామి కల్యాణాన్ని వేదపండితులు వైభవంగా జరిపించారు. పలువురు దంపతులు పీటల మీద కుర్చొన్ని ఈ క్రతువులో పాల్గొన్నారు. ప్రక్కిలంకలో ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారికి అభిషేకాలు, తులసీదళాలతో పూజ అనంతరం వల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పలు రకాల పుష్పాలతో అలకరించారు.

**కొయ్యలగూడెం మండలంలో..**

సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినం సందర్భంగా శనివారం కొయ్యలగూడెం మండలం కన్నాపురం, బయ్యనగూడెం కొయ్యల గూడెం, రాజవరం, మంగపతి దేవిపేట గ్రామాల్లో స్వామివారి కళ్యాణం శుక్రవారం కనుల పండువగా జరిగింది. కన్నాపురం, బయ్యన గూడెం ఆలయాల్లో విద్యుద్దీపాలంకరణ చేశారు. చలువ పందిళ్లు వేశారు. శనివారం నుంచి షష్ఠి తిరునాళ్ళ నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు.

## నేడు మెగా పేరెంట్స్ మీటింగ్ విస్తృత ఏర్పాట్లు

పోలవరం: పోలవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో శనివారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్ మీటింగుకు పాఠశాల విద్యాశాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. తల్లిదండ్రుల సమావేశాలను పండుగ వాతావరణంలో భారీ ఎత్తున నిర్వహించడానికి ఒక్కో మండలంలో రెండు పాఠశాలలను పైలట్ పాఠశాలలుగా ఎంపిక చేశారు. మిగిలిన పాఠశాలల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీల ఆధ్వర్యంలో సమావేశాలు జరుగనున్నాయి. సమావేశానికి హాజరు కావాలని కోరుతూ విద్యార్థుల చేత ఆహ్వాన పత్రికలు తయారు చేయించి ఇళ్లకు అందజేశారు. విద్యార్థుల సమగ్ర ప్రగతి నివేదికలను తెలియపరచడానికి వీలుగా హోలోస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను సిద్ధం చేశారు. ఈ మేరకు కొయ్యలగూడెం డివిజన్ పరిధి లోని 10మండలాల్లో 43088 మంది విద్యార్థులకు హోలిస్టిక్ కార్డులను అందజేయనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, తల్లులకు ముగ్గుల పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం ప్రత్యేక ఆహార పదార్థాలతో శుభ దిన్ భోజనం కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు.

### చిన్నబిడ్డలు చదువుకునే

# పాఠశాల పనుల్లోనూ వైసీపీ మార్కు దోపిడీ

**- తూతూ మంత్రంగా పనులు.. బిల్లుల వసూళ్లపై విచారణ జరిపిస్తా: సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి**



మనుబోలు (చైతన్యరథం): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రాంగణంలో నాడు-నేడు పనులను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కంటపడిన లోపాలపై ఆయన మండిపడ్డారు. నాడు నేడు పథకంలో రూ.73 లక్షలతో పనులు చేసినట్లు ఆనాటి మంత్రి కాకాణి శిలాఫలకం వేసుకున్నాడన్నారు. ఇప్పుడు ఏ గదిలోకి వెళ్లినా పైకి చూస్తే శ్లాబు కమ్ములు బయటకు వచ్చి పెచ్చులూడి పడుతున్నాయన్నారు. తూతూ మంత్రంగా పనులు చేసి బిల్లులు చేసుకున్నారన్నారు. నీసం ప్లాస్టరింగ్ చేయకుండా అతుకులు వేశారన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో 260 మంది విద్యార్థినులుంటే మూడు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయన్నారు.

నాబార్డు నిధులతో చేపట్టిన పనులు పూర్తి చేయకుండా మరుగుదొడ్ల నిర్మాణాలను పెండింగ్ పెట్టారన్నారు. రూ.30 వేలు ఖర్చు పెడితే మరిన్ని మరుగుదొడ్లు అందుబాటులోకి వస్తాయని ఉపాధ్యాయులు చెప్పడంతో ఆ నిధులు తాను ఇచ్చి పనులు పూర్తి చేయిస్తానని మంత్రి చెప్పారు. నాడు నేడు పనుల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపిస్తానన్నారు. చిన్న పిల్లలు చదువునే స్కూళ్ల విషయంలోనూ దోపిడీకి పాల్పడడం దారుణమన్నారు.



# కలెక్టర్, ఎస్పీతో పోలంరెడ్డి భేటీ

**- పర్యావరణ పరిరక్షణపై చర్చ**

**- సాయం కోరిన దినేష్.. సహకరిస్తానన్న కలెక్టర్**

నెల్లూరు, (చైతన్యరథం): పర్యావరణ పరిరక్షణకు సంబంధించి తన వంతు సహకారం అందిస్తానని పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, కలెక్టర్ ఆనంద్ శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టవలసిన కార్యక్రమాలు, జిల్లాలో ఉన్న పరిశ్రమల వ్యర్థాలు ఎలా నిర్వీర్యం చేస్తున్నారనే అంశాపై చర్చించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ జిల్లాలో పర్యావరణ పరిరక్షణ కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని తెలియచేశారు.

అనంతరం ఎస్పీ జి.కృష్ణకాంత్‌ను క్యాంప్ కార్యాలయంలో పోలంరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.



# భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సులు



సంతనూతలపాడు (చైతన్యరథం): భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నెల రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా కలెక్టర్‌కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. క్షేత్ర స్థాయిలో వున్న భూ సమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుండి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గం, చీమకుర్తి మండలం, ఇలపావులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుల్లో కలెక్టర్ అన్సారియా, స్థానిక ఎమ్మెల్యే విజయకుమార్‌తో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో వున్న భూ సమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంతో సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా లోని 826 గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా షెడ్యూలు రూపొందించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 38 గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే మీ కోసం కార్యక్రమంలో కుడా ఎక్కువగా రెవెన్యూ/ భూ సంబంధిత సమస్యలపై అర్జీలు వస్తున్నాయని, ఈ అర్జీల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు వేదిక కామన్నదని అన్నారు. నెల రోజుల పాటు జరిగే రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ గ్రామానికి సంబంధించి మీ కోసం కార్యక్రమంలో 31 అర్జీలు వచ్చాయని, వీటిని పరిష్కరించేలా చర్యలు తీసకుంటున్నామని తెలిపారు. ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయ కుమార్ మాట్లాడుతూ, భూ సమస్యలన్ని పరిష్కరించడానికే ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. భూసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుందన్నారు. భూ సమస్యలతో ప్రజలు బాధపడుతున్నట్లు గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరిగే పనికి రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలికిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, మండల ప్రత్యేక అధికారి, డ్వామా పిడి శ్రీ జోసఫ్ కుమార్, రెవెన్యూ సదస్సుల ఉద్దేశ్యాన్ని, ఆవశ్యకతను వివరించారు.

# నిరాడబరంగా గడపగడపకూ కోటంరెడ్డి

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): 19వ డివిజన్ పాత కాలువకట్ట, అరవింద నగర్ ఎక్స్ టెన్షన్, శ్రీహరి నగర్‌లలో మూడవ రోజు ప్రారంభమైన గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం నిరాఘాటంగా కొనసాగింది. మూడవ రోజు హంగు, ఆర్భాటాలు, పూలు, బాణసంచా మోతలు లేకుండా టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



# వెంకటగిరిలో కొత్త ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం

**- వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల**

వెంకటగిరి (చైతన్యరథం): కొత్తగా నిర్మించిన మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవనాన్ని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వెంకటగిరి శాసనసభ్యుడు కురుగొండ్ల రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, మండల అధ్యక్షుడు, అధికారులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

డక్కిలి: డక్కిలి మండలం, నాగోలు గ్రామపంచాయతీ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుకు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, అధికారులు వివరాలు ప్రకటించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెవెన్యూ సదస్సులు పాల్గొని ప్రజా సమస్యలను పరిశీలించారు. డక్కిలి మండలంలో నాగవోలు పంచాయతీలో ప్రారంభమైన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ



గత ప్రభుత్వ పాలనలో రైతులు నిర్లక్ష్యానికి గురయ్యారని వారి సమస్యలు తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా జనవరి 8వ తేదీ వరకు 33 రోజులపాటు ఈ సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వం రామచంద్ర నాయుడు, పోలంరెడ్డి కోటిరెడ్డి, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, యోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి, చైతన్యరథం: అన్నమయ్య జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సంబేపల్లి మండలం మోటకట్ల గ్రామంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. అన్నమయ్య జిల్లాలో నూటికి 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించామని మంత్రి తెలిపారు. రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ ఆక్రమణలు, ఫ్రీ హెరాల్డ్, మ్యూటేషన్, డీకేటి,రీ సర్వే, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి రైతులకు మేలు చేసిందన్నారు. అధికారులు రెవెన్యూ సదస్సులలో భాగస్వాములై ప్రత్యేక శ్రద్ధతో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. తీసుకున్న ప్రతి ఫిర్యాదుకు సంబంధిత అర్జీదారునికి రసీదు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగేలా సమస్యలు పరిష్కరించాల న్నారు. ఇక నుంచి భూ బాధి తులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా రెవె న్యూ సదస్సులలో వచ్చే అర్జీల ను వీలైనంతవరకు అక్కడికక్క డే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రెవిన్యూ సద స్సుల గురించి చాలామందికి తెలియదని ఈ సదస్సులపై ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. రాబోయే రోజుల లో జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు

- మంత్రి సవిత ప్రశంస
- సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ
- పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం): ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహాభాగ్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి సవిత ,పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ప్రభుత్వ రాయితీపై రైతులకు ఇరిగేషన్ పరికరాలు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి సవితతో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన ఈడిగ నీల్ల రమణ 5 లక్షల 13 ,134 రూపాయలు కొలిమి ముంతాజ్ ఖాన్ 2,24 ,100 పేగోళ్ల శంకరమ్మ 1,53,930 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద కొడుకుగా ఆదుకుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్లు శ్రీనివాసులు, రామకృష్ణ టిడిపి సాలెక్కా గారి శ్రీనివాసులు ,కూటమి పార్టీల నాయకులు ధర్మతేజ ,కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు సామకోటి ఆదినారాయణ ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## వైసీపీ నేతలు టీడీపీలో చేరిక

మడకశిర (చైతన్యరథం): రోళ్ల మండలం కాకి పంచాయతీ ఎల్ వడ్రహట్టి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, జిల్లా అధ్యక్షులు అంజనప్ప, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి అధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కాకి పంచాయతీ ఎల్ వడ్రహట్టి, మాజీ ఎంపిటిసి రంగప్ప, పాండురంగప్ప మల్లప్ప, భూతరాజు, రంగే గౌడ్ హనుమంతరాయప్ప, తదితరులు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

పుట్టపర్తి (చైతన్యరథం): భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కొత్త చెరువు పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మతో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగంలో అంబేద్కర్ గారు కల్పించిన పౌరహక్కులు, ఆదేశిక సూత్రాలు నేటికీ, ఏనాటికీ ప్రజలకు రక్షణగానే నిలుస్తాయని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారు. భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారు అని కొనియాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు రామకృష్ణ, శ్రీనివాసులు, సాలెక్క గారి శ్రీనివాసులు, కూటమి పార్టీల నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మంతి నారా లోకేష్ చొరవతో విద్యా వ్యవస్థలో సరికొత్త విప్లవం

- పాఠశాల సమావేశాలపై ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, (చైతన్యరథం): విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ప్రతి ఒక్క



విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొస్తోందని ఇందులో భాగంగా... రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శనివారం ఉదయం 9 గంటలకు రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలోని ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే సమావేశానికి పరిటాల సునీత హాజరు కానున్నారు. సమావేశాల్లో ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులు కూడా పాల్గొని ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.





## రెవిన్యూ సదస్సులతో భూసమస్యలు పరిష్కారం

- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి స్పష్టీకరణ

పుట్టపర్తి (చైతన్యరథం): పుట్టపర్తి రూరల్ మండలం కోట్లపల్లి గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం నుంచి రాష్ట్రంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణను కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. వచ్చేనెల 8వరకూ 33 రోజులపాటు జరిగే ఈ సదస్సుల్లో వచ్చే విజ్ఞప్తులను 45 రోజుల్లో పరిష్కరిస్తామని అన్నారు. భూ తగాదాలు కారణం గత ప్రభుత్వం చేసిన తప్పిదమేనని ఆమె అన్నారు.

### వైసీపీ తప్పిదాల వల్లే భూ తగాదాలు: ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి విమర్శ

ఎమ్మిగనూరు (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ప్రజలు నరకయాతన పడ్డారని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఎమ్మిగనూరు మండలం గుడికల్లు గ్రామంలో రెవెన్యూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, రైతులు సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారానికి ఈ రెవెన్యూ సదస్సులు ప్రారంభించామన్నారు. దీని ద్వారా భూ సమస్యలు పరిష్కారం సులభం అవుతాయన్నారు. దీన్ని ప్రజలు రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు కూడా మంజూరు అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎస్ రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ కబ్జాదారుల నుండి దేవుడి భూములు విడిపిస్తా మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ ఎన్ రాఘవేంద్రరెడ్డి స్పష్టీకరణ

మంత్రాలయం, (చైతన్యరథం): వైసీపీ నాయకుల కబ్జాకు గురైన దేవుని ఇనాం భూమి వందల ఎకరాలను కబ్జా నాయకుల నుంచి విడిపించే బాధ్యత తీసుకుంటామని మంత్రాలయం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎస్.రాఘవేంద్ర రెడ్డి స్పష్టం చేశారు. మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం కందుకూరు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులో భాగంగా నిర్వహించే గ్రామ సభలో ఆయన మాట్లాడారు. రాఘవేంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ కందుకూరు మరియు కడదొడ్డి గ్రామాలలో దేవుని ఇనాం వందల ఎకరాల్లో కబ్జా చేసిన వైసీపీ నాయకులను వదిలే ప్రసక్తే లేదని సభ ముఖంగా తెలియజేశారు. ఈ సమావేశంలో రైతులు మరియు భూ సమస్యలు ఉన్న వ్యక్తులు పాల్గొని వారి సమస్యలను అర్జీ రూపంలో తెలియజేసి రసీదుని రూపంలో తిరిగి పొందారు..ఈ కార్యక్రమంలో .ఎమ్మార్వోముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, తోవి రామకృష్ణ, నడిగినేని అయ్యన్న పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులు ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

పత్తికొండ (చైతన్యరథం): వెల్దుర్తి మండలం సూదేపల్లి గ్రామంలో రెవిన్యూ సదస్సులను పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంకుమార్ ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రీ సర్వే పేరుతో హడావుడిగా గ్రామాలలో సర్వేలు చేపట్టి భూ కబ్జాలకు పాల్పడిందన్నారు. తన సొంత గ్రామమైన క్రిష్ణగిరి మండలం కంబాలపాడులో కూడా యథేచ్ఛగా భూములను ఆక్రమించారన్నారు. సదస్సుల ద్వారా గ్రామాలలోని రైతులు, ప్రజలు సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. సూదే పల్లె చెరువుకు నీళ్లు తీసుకొస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని, చెరువుకు నీరు నింపి మాట నిలబెట్టుకున్నామన్నారు. కబ్జాలకు ఆలవాలమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రద్దు చేశారన్నారు. కార్యక్రమంలో మండల ముఖ్యనాయకులు, మండల ప్రత్యేక అధికారి తులసి దేవి, తాసిల్దార్ చంద్రశేఖర వర్మ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## నిలిచిపోయిన రోడ్ల విస్తరణ పనులను పరిశీలించిన మంత్రి బీ.సీ జనార్ధన్‌రెడ్డి

కర్నూలు (చైతన్యరథం): కర్నూలు నగరం, నంద్యాల చెక్ పోస్ట్ నుండి గార్గేయపురం మార్గంలో నిలిచిపోయిన రోడ్ల విస్తరణ పనులను శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి, నంద్యాల చెక్‌పోస్ట్ నుండి గార్గేయపురం రోడ్ల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# పార్లమెంటు ఆవరణలో ఆసక్తికర సన్నివేశం!

## ◆ఖర్గే మాటలు.. మోదీ నవ్వులు



న్యూఢిల్లీ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పార్లమెంటు ఆవరణలో శుక్రవారం మహాపరినిర్వాణ్ దివస్ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్కడ ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పరస్పరం పలకరించుకొని కాసేపు నవ్వుతూ మాట్లాడుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మల్లికార్జున ఖర్గే తదితరులు హాజరై నివాళులర్పించారు. ఈసందర్భంగా ఖర్గే మోదీ వద్దకు వచ్చి షేక్ హ్యాండ్ ఇచ్చారు. అనంతరం ఇరువురు నేతలు కాసేపు నవ్వుతూ ముచ్చటించారు. ఎప్పుడూ పరస్పర విమర్శలు చేసుకొనే నేతలు ఒకేచోట నవ్వులు పూయిస్తూ మాట్లాడుకుంటున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి. మరోవైపు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. సమానత్వం కోసం బీఆర్ అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఈరోజు ఆయన సహకారాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన సంకల్పాన్ని నెరవేర్చేందుకు మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాం' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.





# రాజ్యసభలో నగదు కలకలం!

## ◆కాంగ్రెస్ ఎంపీ సీటు వద్ద నోట్ల కట్ట

న్యూఢిల్లీ: రాజ్యసభలో భారీగా నగదు పట్టుబడింది. ఎంపీ అభిషేక్ సింఘ్వీ సీటు వద్ద నోట్ల కట్ట లభ్యమైనట్లు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ శుక్రవారం వెల్లడించారు. సాధారణ భద్రతా తనిఖీల్లో భాగంగా గురువారం సభ వాయిదా పడిన తర్వాత సెక్యూరిటీ సిబ్బంది తనిఖీలు నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.500 నోట్లతో ఉన్న నగదు కట్టను గుర్తించినట్లు చెప్పారు. సీటు నంబర్ 222 నుంచి భద్రతా అధికారులు కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆ సీటు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన ఎంపీ అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించినట్లు గుర్తించినట్లు చైర్మన్ వెల్లడించారు. ఈ అంశంపై విచారణకు ఆదేశించినట్లు ధన్‌ఖర్ వెల్లడించారు. మరోవైపు ఈ ఘటనపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంలో సింఘ్వీ పేరును ప్రస్తావించడంపై మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు.



### యూపీలో రెండు ప్రమాదాలు

# 12 మంది దుర్మరణం

లక్నో: ఉత్తరప్రదేశ్‌లో శుక్రవారం రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ రెండు ప్రమాదాల్లో 12 మంది దుర్మరణం పాలయ్యారు. ఆగ్రా-లక్నో ఎక్స్‌ప్రెస్ వేపై ప్రయాణికులతో వెళ్తున్న ఓ డబుల్ డెక్కర్ బస్సు అదుపుతప్పి ట్యాంకర్‌ను ఢీకొట్టింది. యూపీలోని కన్నౌజ్ జిల్లాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రులకు తరలించారు.

ఇదిలావుండగా శుక్రవారం తెల్లవారుజామున యూపీలో మరో రోడ్డు ప్రమాదం జరిగింది. ఝాన్సీ-మీర్జాపూర్ హైవేపై వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మరణించారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు.

# శంభూ సరిహద్దుల్లో రైతుల ఆందోళన ఉద్రిక్తం

## ◆టియర్ గ్యాస్ ప్రయోగించిన పోలీసులు



న్యూఢిల్లీ: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పంజాబ్-హర్యానా నడుమ గల శంభూ సరిహద్దుల్లో రైతులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు శంభూ సరిహద్దులకు చేరుకుని.. ఢిల్లీలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. దాంతో ఆందోళనకారులు పరుగులు తీశారు. పలువురు సొమ్మసిల్లి కిందపడిపోయారు. పోలీసులు, రైతుల ఉరుకులు, పరుగులతో ఆ ప్రాంతమంతా గందరగోళంగా మారింది. కాగా వ్యవసాయ సంస్కరణల ద్వారా తమకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళనకు దిగారు. శుక్రవారం చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు.

### 10 గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలు బంద్

రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ హర్యానాలో రైతులు ఆందోళనకు దిగారు. భారీ సంఖ్యలో రైతులు శంభు సరిహద్దుకు చేరుకుని ర్యాలీగా ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ సరిహద్దుల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. రైతుల ఆందోళనకు సంబంధించి ఎవరైనా పుకార్లు పుట్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ముందు జాగ్రత్త చర్యగా అంబాలా జిల్లాలోని 10 గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపేశారు. అయితే బ్యాంకింగ్, మొబైల్ రీచార్జ్ సేవలకు ఎలాంటి అంతరాయం ఉండదని పేర్కొన్నారు. ఈ మేరకు హర్యానా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఆ మేరకు టెలికామ్ ప్రొవైడర్లకు కూడా తగిన సూచనలు చేసింది.



# మహారాష్ట్ర ప్రొటెం స్పీకర్‌గా కాళిదాస్ కొలాంబ్‌కర్

ముంబై: భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు కాళిదాస్ కొలాంబ్‌కర్ మహారాష్ట్ర అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఆ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కొలాంబ్‌కర్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. మహారాష్ట్ర రాజ్‌భవన్‌లో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో కాళిదాస్ కొలాంబ్‌కర్ ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో కొలాంబ్‌కర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఆ తర్వాత అసెంబ్లీకి శాశ్వత స్పీకర్‌ను, డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. కాగా మహా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, అజిత్‌పవార్ ఎన్సీపీ, ఏక్‌నాథ్ షిండే శివసేనలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది. దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ డిప్యూటీ సీఎంలుగా ప్రమాణస్వీకారం చేశారు. త్వరలో నూతన అసెంబ్లీ కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో ప్రొటెం స్పీకర్‌ను నియమించి ప్రమాణస్వీకారం చేయించారు.

# ప్రసవం తర్వాత ఆరుగురు మహిళల మృతి

## ◆కర్ణాటక వ్యాప్తంగా ఆందోళనలు

బెంగళూరు: ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ తర్వాత ఆరుగురు మహిళలు మరణించడం కలకలం రేపింది. సిజేరియన్ సర్జరీ తర్వాత వీరంతా చనిపోవడం గమనార్హం. దీనిపై ఆరోగ్య మంత్రి స్పందించారు. ఈ సంఘటనపై ప్రజలు నిరసన తెలపాలన్నారు. కర్ణాటకలోని బళ్లారి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బళ్లారిలోని విజయనగర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో డెలివరీ కోసం 25 ఏళ్ల సుమయ నవంబర్ 10న అడ్మిట్ అయ్యింది. నవంబర్ 12న ఆమెకు సిజేరియన్ ఆపరేషన్ చేశారు.

కాగా, సుమయకు సర్జరీ తర్వాత ఐవీ ఫ్లూయిడ్స్ ఇచ్చారు. అయితే ఆమెకు కిడ్నీ సమస్యలతో పాటు బహుళ అవయవ వైఫల్యానికి దారితీసింది. డయాలసిస్ చేయించుకుంటున్న సుమయ డిసెంబర్ 5న మరణించింది. ఆమెకు ముందు రోజమ్మ, నందిని, ముస్కాన్, మహాలక్ష్మి, లలితమ్మ కూడా డెలివరీ అనంతర సమస్యల వల్ల మరణించారు. దీంతో ఈ సంఘటనలపై ఆ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి.

మరోవైపు కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేష్ గుండూరావు ఈ ఘటనలపై




దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి పరిణామాలను ప్రజలు సహించరాదని, నిరసనలు తప్పవని అన్నారు. బాధితులకు ప్రభుత్వం ఇప్పటికే నష్టపరిహారం ప్రకటించిందని తెలిపారు. ఇకపై ఎలాంటి మరణాలు సంభవించకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

నిర్లక్ష్యం వహించిన వారితోపాటు బాధ్యులపై చర్యలు చేపడతామని ఆరోగ్య మంత్రి దినేష్ గుండూరావు తెలిపారు. వీరి మరణాలకు ఐవీ ఫ్లూయిడ్స్ కారణమని ల్యాబ్ పరీక్షలో తేలిందన్నారు. దీంతో వాటిని సరఫరా చేసిన బెంగాల్ ఫార్మా కంపెనీపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్‌ను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు.

# అదానీని తమిళనాడు సీఎం స్టాలిన్ కలవలేదు

## ◆మంత్రి వి.సెంథిల్ బాలాజీ స్పష్టీకరణ

చెన్నై: ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కలవలేదని, అదానీ గ్రూపుతో ఎలాంటి కాంట్రాక్టుపైనా సంతకం చేయలేదని ఆ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి వి.సెంథిల్ బాలాజీ స్పష్టం చేశారు. ఈ అంశంపై ఎవరైనా వదంతులు వ్యాప్తి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీఎంకే హయాంలో ఆ సంస్థతో ఎలాంటి ఒప్పందం చేసుకోలేదన్నారు.

సీఎం స్టాలిన్ అదానీని కలిశారని, అధిక ధరకు సోలార్ విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నారంటూ ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను, మీడియా కథనాలను బాలాజీ ఖండించారు. అదంతా కల్పిత ప్రచారమేనన్నారు. డీఎంకే హయాంలో ఎలాంటి ఒప్పందమూ కుదుర్చుకోలేదని స్పష్టం చేశారు. యూనిట్‌కు రూ.7.01 చొప్పున విద్యుత్



కొనుగోలుకు సంబంధించిన కేసు సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉందన్నారు. అన్నాడీఎంకే హయాంలో రామనాథపురం జిల్లాలో అదానీ గ్రూపునకు చెందిన 648 మెగావాట్ల సోలార్ ప్లాంట్ నుంచి విద్యుత్ కొనుగోలు కోసం 2015లో చేసుకున్న ఒప్పందాన్ని డీఎంకే ప్రభుత్వం చేసుకున్నట్లుగా చిత్రీకరించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సుప్రీంకోర్టులో ఉన్న కేసును పక్కనపెట్టి తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారన్నారు. సీఎం ప్రతిష్టను దిగజార్చేలా తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.